
# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*



KRIS VEMURI

వంశీ బంగారు పతకాలు - ప్రవాసాంధ్రులకు - పే 4,5 ; జనార్ధన్, రామకృష్ణల కచేరి, పే. 28.

Bulk Rate
US Postage
PAID

Address Correction Requested

August 1985

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి 2: ఆగస్టు 1985 సంచిక 8



**The Telugu Fine Arts Society, Inc.**
(A Not for Profit Corporation)
77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees 1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

Secretary
Mr. Ram A. Manchi
(718)232-1956

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

Literary
Dr. K.V. Rao
(718) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08876
(201) 463-0876


....


WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.

ముఖచిత్రం: "ప్రశాంతత" TRANQUILITY; KRIS VEMURI PISCATAWAY, NJ


## తొలిపలుకు :

ఈ వేసవిలో మనం ఎన్నో రకములయిన కార్యక్రమములను జరుపుకుంటున్నాం. పద్మప్రియ జొన్నాడ రంగేట్రము, శోభానాయుడు బృందం చండాలిక నృత్యనాటిక, రాగిణీ బోస్ భరత నాట్యం, బాపు చిత్ర కళాప్రదర్శన, టంగుటూరి సూర్యకుమారి, మనోహరం మొ॥ ఇవే గాక తెలుగువారయిన జనార్దన్ రామకృష్ణల కార్యక్రమము, దీనికి ఎందరూ తప్పక రాగలరని ఆశిస్తున్నాము. Informal గా జరిగిన వంశీ రామరాజు, ఆచార్య తిరుమలల సమావేశములో ముఖ్యమైన సంఘటనలు జరిగాయి. భారతదేశము నుండి వచ్చిన కళాకారులనే కాకుండా ఇక్కడి కళాకారులను గుర్తించి పతకములను ప్రకటించి, భారతదేశములోనూ, ఆంధ్రప్రదేశములోనూ ఇక్కడి కళాకారుల ప్రదర్శనలను నిర్వహించటంలో ముందంజ వేసిన వంశీ సంస్థకు, వ్యవస్థాపకులు శ్రీ వంశీ రామరాజునకు అభినందనలు తెలుపాలి. మన సంస్థలో విలేరణకు ఇంతకంటె ఏం కావాలి? ఇట్టు మొదటిసారిగా ప్రకటించిన నాలుగు ప్రవాసాంధ్ర వంశీ బంగారు పతకాలలో ఒకటి మన సంస్థ కార్యక్రమములలో చురుకుగా (సంఘసభ్యులు) పాల్గొంటున్న శ్రీమతి ప్రభ రఘునాథ్ గారికి, త్రైరాష్ట్ర తెలుగు సారస్వత సాంస్కృతిక కార్యక్రమములకు రూపమిచ్చిన డా. రవీంద్రనాథ్ గుత్తికొండ గారికి లభించడం ఎంతో ఆనందదాయకమయిన విషయం. గర్వకారణం. మన సంస్థకు వ్యక్తుల సహాయ మొనరించగలమని శ్రీ రామరాజు గారు అన్నారు. ఈ విషయములో మీ యందరి సహకారంతో ముందు ముందు ఎన్నో కార్యక్రమములు, సంస్కృతీ ప్రధానమైన విషయములలో నిర్వహించగలమని ఆశిస్తున్నాను ... రామకృష్ణ జొన్నాడ

ఈ సంచిక కూర్పులో డా. కె.వి.ఆర్. శర్మ, డా. కె.వి. రావు గారు సహకరించారు. (కె.ర.)

## విషయ సూచిక :


1. తొలిపలుకు ..... 2
2. వార్తలు ..... 2
3. COMMENTS ..... RAJITA BHAVARAJU ..... 3
4. వంశీ బంగారు పతకాలు ..... 4
5. తీరిపోతది కష్టం (గేయం) ... వంశీ రామరాజు ..... 5
6. TELUGU JYOTI 20 QNS ... K.V.RAO ..... 7
7. మొదటి చూపు .. బహుమతి కథ .. కుందుర్తి రవీంద్రనాథ్ ..... 8,9
8. అమెరికా ఇల్లాలి ముచ్చట్లు ... కిరణ్మయి ..... 10
9. CREATION OF WORLD ... PANDIT VENKAT KANUMALLA ..... 11
10. BCT TRUST NEWS ..... 12
11. సరదా జ్యోతి ..... 12
12. BRAIN TEASERS .... SUBBARAO ..... 13
13. తెలుగువారి ఆచారవ్యవహారాలు .. పండిత వేదాల రంగాచార్య ..... 14
14. తెలుగు జానపద సంగీతాలు .. రవీంద్రనాథ్ గుత్తికొండ ..... 15
15. సరదా జ్యోతి ..... 17
16. శనివారం సమస్య (గానం) ... శివరాజు పరబ్రహ్మమూర్తి ..... 18
17. అమ్మ ... కథ ... సౌభరి ..... 19,20,21
18. సమ్మతి ... వేమూరి వెంకటరమణ ..... 22
19. భర్తల దౌర్జన్యం నశించాలి ... తెన్నేటి సుధ ..... 23
20. ANSWERS TO YOUTH QUESTIONS ..... 24,25
21. PROBLEM OF THE MONTH K.V.RAO ..... 25
22. సుందర మకరందాలు ... సి. నారాయణరెడ్డి ..... 26
23. MUSINGS — SUBBARAO ..... 26
24. PICNIC ..... 28
25. సితార్, లలిత సంగీతం ..... 28


INDEX TO ADVERTISERS.


AIR INDIA ..... 27 ; ALI APPLIANCES ..... 16 ; CORALS & JADE ... 25 ; DAMA VENKIAH ... 23 ; FLUSHING CARPET CENTER ..... 7 ; KAMALA ENTERPRISES .. 6 ; KRISHNA M. VEMPATY .... 3 ; MANGALA GOWRI MANIKONDA ... 18 ; NEETHA CORALS .... 17 ; N. SETHIA .... 19 ; PAUL RAJAN .... 28 ; RADHIKA NAGUBANDI .... 17 ; RAMESH SAKARIA ... 22 ; RAM KOLLURI ... 21 ; SHAMIANA SWEETS .... 18 ; STATE BANK OF INDIA ... 3 ; TAJ MAHAL ... 20 ; VRD SYSTEMS .... 22 , VUTHOORI KASHINATH .... 12 ; VENKATA S. GORTI .... 21 ; RK VIDEO .... 10 .

వంశీ — ప్రక్క పేజీ తరువాయి

వంశీ సంస్థ పైనలుగురికీ అభినందనలను తెలుపుతున్నది.
ఈ బంగారు పతకములను హైదరాబాదులో బహూక
రించబడుతాయి. పూర్తి వివరములను
వంశీ ఆర్ట్ థియేటర్స్, 2-1-527/5, నల్లకుంట,
హైదరాబాదు - 500 044 (Phone: 61001) ద్వారా
తెలుసుకోవచ్చును.
వంశీ సంస్థ ప్రవాసాంధ్రులను, తెలుగు దేశం వారికీ ఒక వేదిక
కల్పించటానికి "వంశీ ప్రియ" మాసపత్రికను స్థాపించిం
ది. సంవత్సర చందా: 20 డాలర్లు. యావజ్జీవ చందా॥
116 డాలర్లు.
వంశీ సంస్థ మీ సలహాలను కూడా కోరుచున్నది. మీ
మీ అభిప్రాయములను తెలుగుజ్యోతి ద్వారా తెలియ
జేయవచ్చును.

1985 జూలై 21వ తేదీ పిస్కాటువేలో వంశీ సంస్థ
ప్రధాన కార్యదర్శి, వ్యవస్థాపకులు వంశీ రామరాజు
గారు ప్రసిద్ధ యువ కవులు, చైతన్య కళాశాల (హైదరాబాదు)
తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ ఆచార్య తిరుమల గారు
Informal గా కొంతమంది సభ్యులను, సభ్యేతరులను
కలుసుకున్నారు. ఆచార్యులు మధురంగా కావ్యగానం
చేశారు. ఆ సందర్భములో తెలుగు కళాసమితి
తరఫున మెమెంటోలు అందజేయడమైనది. ఆ
సందర్భములో జరిగిన చర్చల తరువాత శ్రీ రామ
రాజుగారు మన తెలుగు కళాసమితి అధ్యక్షుల
కిలా తెలియజేశారు.

"శ్రీ రామకృష్ణ ఖొన్నాడగారికి వంశీ వందనములు.
మీరు చూపించిన ఆదరణ మరువలేనిది.

1. మీతో చర్చించిన విధంగా మన కళాకారులు హైదరాబాదు వస్తే కార్యక్రమముల నేర్పాటు చేయుటంలో మా పూర్తి సహకారాన్ని అందిస్తున్నాము.
2. మీరు అంగీకరిస్తే, మీరు నిర్ణయించిన TERMS లో వంశీ ఒక కార్యక్రమాన్ని అందించగలదు.
   a) శ్రీకృష్ణ-సత్య, b) అహల్యశాపం, c) పాండవోద్యోగ విజయాలు, d) బుడబుక్కల కథ, e) లలిత సంగీత విభావరి, f) మ్యూజిక్, మిమిక్రీ.

పై కార్యక్రమములను కేవలం 5,6గురు సభ్యులతో చే
యించగలం. మీరు ఏ ప్రక్రియనైనా ఎన్నుకోవచ్చును.
వీటిలో మీ కళాకారులనుకూడా చేర్చుకుని కార్యక్రమ
ములు రూపొందించబడును. ఈ విషయములను
మీలో మీరు మాట్లాడుకొని ఒక నిర్ణయానికి రాగల
రు. వంశీ సంస్థ మీకు మా పూర్తి సహకారము
లను అందజేయగలదు. సెలవు

మీ కళామిత్రుడు
వంశీ రామరాజు వ్రాలు
23/7/85. "

# తీరిపోతది కష్టం...

వంశీ రామరాజు*
హైదరాబాదు, ఇండియా

తెల్లవారి పోయె చల్లనీ నా సామి
ఏడుకొండలవాడ వెంకన్న సామి

చింతపల్లి అడవిలాంటి
ఈ మాయా పెపంచాన
చింత వేరు కానే వాడ్ని
చింత తీర్చే వాడివని
నిను చేర వచ్చాను

చంటివాడి ఆకలి తీర్చలేని వాడ్ని
బండిమీద వచ్చేందుకు డబ్బులేని వాడ్ని
ఏడుకొండలు నడిచి మెట్టు మెట్టుకు మొక్కి
నిను చేర వచ్చాను.

నే కొండ ఎక్కాక ఈ గాలి పీల్చాను
ఆయాసమే పోయె నిలువెల్ల నీదాయె
చీటీలు తేలేను టిక్కెట్టు కొనలేను
మునుం ముందుగా నేను నిను చేరలేను.
మూడు రోజులనుంచి వరుసలో నిలబడితి
ఇక్కడే నిను చూడ రోజులే పడుతుంటే
పరమందు నిను చేర వరుస ఎంతుండునో!

కడుపులో ఆకలి కాల్చి వేస్తావుంటే
నీ నామ స్మరణలో కడుపు నింపేశాను
అగచాట్లు కోర్చి నిను చేరవచ్చాను
పెద్దోళ్ళు క్షణమైన నిను చూడనివ్వరు.

చెప్పుకో మాటైన చాలకానే దయ్యా
నా ఇంటి ఆడది
సిరిగినా ఆ యమ్మ పైట చెరుగును చింపి
ఒక్క రూపాయేమో ఒడుపుగా బిగచుట్టి
సాకేటి దారవని ముడుపుగా తెచ్చాను
పెద్దోళ్ళ ముడుపులు పేదోళ్ళ ముడుపులు
ఏదైనా నీకొకటే
బాధలన్నీ ఒకటే బంధమంతా ఒకటే
ముడుపులన్నీ కలిపి మమ్మాదుకొంటావు
చదువులే చెప్పించి, సత్రాలు కట్టించి
మందులే ఇప్పించి మమ్మాదుకొంటావు
అందుకే నా సామీ నువ్వంటే ఇష్టం!

మనిషినే పిండేటి మారాజు కంటే
మా అయ్య నీ రూపే మా కెంతో ఇష్టం!
నిను తల్చుకుంటేనే తీరిపోతది కష్టం

—o0o—

**K A M A L A   E N T E R P R I S E S**

(Indian Groceries, Video Rentals & Jewelry)

251 FRENCH STREET (Near CHICKS INN) Rt. 27

**NEW BRUNSWICK, NJ 08901**

* One Stop Shopping For All Your Daily Grocery Needs

* One Of A Kind Jewelry To Satisfy Your Taste


**YOUR SATISFACTION IS OUR PRIME CONCERN**

* Fresh Vegetables
* Sale of Jewelry & Groceries
* Latest Video Movies In Hindi And All The South Indian Languages
* Telugu & Hindi Records And Telugu Books For Rental
* Red Carpet Service
* Well Known PRIYA Pickles
* Quality Jewelry
* Indian Sweets & Munchies

$$$$$$$$$$$$$$$$$$.
COMPETITIVE PRICES
$$$$$$$$$$$$$$$$$$

*****************
COURTEOUS SERVICE
*****************

++++++++++++++++
QUALITY SUPPLIES
++++++++++++++++




Rt, 27

Close to Middlesex and St. Peter's Hospitals, New Brunswick Rail Road Station North Brunswick, Somerset.

####################
NEW **HOURS OF OPERATION**

**Mon - Fri. 10am- 8pm**
**Sat,Sun &**
**Holidays 8am - 8pm**
####################

######################
**FOR FURTHER INFORMATION**

**CALL: MR. Y.S. MURTHY**

**(201) 246-8262**
######################

Youth Forum — **TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH** — K.V.Rao.

In this forum Telugu Jyothi publishes 20 interesting questions, some tricky, some easy, some thought provoking. Answers are provided elsewhere in this issue. Readers are requested to contribute to this forum - Ed.

1. Who is the oldest living Chief administrator of a country ?
2. Who invented 'ticker tape' ?
3. Who is acknowledged as the youngest great grandfather ?
4. Is the Unicorn a horse or a goat or rhino with long legs ?
5. Who is the highest rice producer per acre in the world ?
6. Which country allows feet to be used in boxing ?
7. "Guinness Book of World Records" holds a world record. What is that ?
8. Which is the richest and cheapest source of Vit C ?
9. Amongst the 50 States of USA, which have the highest French speaking population ?
10. How many 'Friday, the thirteenth' most years have ?
11. Where is the world's first and longest unmanned 'metro' (subway) ?
12. Rubik's Cube - you must have seen one and played around at least once. How many smaller cubes has it and how many colors are there ?
13. Who was the first woman killed by FBI ?
14. Which is the world's first nuclear powered submarine ?
15. Who discovered the zippers ?
16. When did Europeons start smoking ?
17. Which N.A.T.O. member nation has the longest name ?
18. Where and when was the first Rubik Cube Championship held ? Who won ?
19. Who served as a Vice Chancellor of any University longest, and where ?
20. Can you guess the size of world's largest omlett and where was it made ?

Answers on page no. 24,25

"Coming soon are smokeless cigarettes to with caffeine-free, sugarless soft drinks."........

"Frstration is waiting two hours for the fireworks to begin and having children fall asleep just before they do" ..

WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

**36-51 MAIN STREET, FLUSHING, N.Y.**

**Monday-Friday 9:30 A.M.-9:00 P.M.**
**Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.** **353-5000**

**FROM STORE TO FLOOR IN JUST ONE DAY**

**On Sale**

**OVER 50,000 SQ. YDS. IN STOCK**

**INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.**

S P E C I A L   S A L E   I T E M S   E V E R Y   W E E K

10% REDUCTION WHEN YOU BRING THIS AD


CALL: Mr. ALI REZWANI

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి 1985 ఉగాది మినీకథల పోటీలో రు. 250 బహుమతి పొందిన రచన.

అందమైన సాయంత్రం. ఆహ్లాదకరమైన వాతావరణం. గేటు తెరుచుకుని ఒత్తు జట్టులో పాపిటలాగున్న బాటలో అడుగుపెట్టాను. అటూ, ఇటూ బారులు తీర్చివున్న పొట్టిచెట్లు సన్నగా వీస్తున్న గాలికి తలలూపుతున్న రంగురంగుల పువ్వులు. ఇంటిముందు చిన్నతోట ఎంతకళ తెస్తుందో!

# మొదటి చూపు

కుందుర్తి రవీంద్రనాథ



శ్యామల వాళ్ళింటికెళ్ళాలంటే నాకు ముఖ్యమైన ఆకర్షణ విశాలంగా పరుచుకున్న ఈ తోట. శ్యామల తండ్రి 'నా రెండో కూతురు ఈతోట తల్లీ' అవి ఎన్ని సార్లు అన్నారో!

''ఎవరండీ?'' ప్రక్క నుంచి వచ్చిన గంభీర స్వరానికి ఒళ్ళు జలదరించింది.

ఒత్తుగా పెరిగిన మొక్కలకి ఆవలగా ఠియాకారంలో పరుచుకున్న కుషన్ కుర్చీలు. ఠీవిగా కాలుమీద కాలు వేసుకుని కూర్చుని వున్నాడతను.

''శ్యామల ఉందాండీ ఇంట్లో''

''లేదు ఇప్పుడే బయటకు వెళ్ళింది — మమ్మీతో కలిసి...''

నాకు ముందే అనుమానంగా వుంది. ఏమీ తోచక బయలుదేరివచ్చేశాను.

''ఇటురండి...'' అతను పిలుస్తున్నాడు. ఇతన్ని ఎప్పుడూ చూడలేదే!

సంశయిస్తూనే తోటలో అడుగుపెట్టాను. టేబుల్ మీద ఖాళీ కప్పు ఒకటి వుంది. తెల్లటి లాల్చీ, పైజమాతో చాలా తాజాగా వున్నాడతను.

''నా పేరు వెంకటేష్. శ్యామల మా పిన్ని కూతురు''

''నేను శ్యామల స్నేహితురాలినండి. అనూరాధ...''

''కూర్చోండి'' చేతులు జోడించాడు.

అప్పుడు చూశాను అతని వైపు— కొద్దిగా పరకాయించి. చాలా అందమైన ముఖం. నిర్మలంగా పలకరిస్తున్న చిరునవ్వు, వెడల్పాటి నుదురుమీద చిరుగాలితో ఆడుకుంటున్న ముంగురులు. షార్ప్‌నోస్. కానీ అతనిలో ఆకర్షణంతా— ఆ కళ్ళలో ఒక విధమైన శక్తి, నమ్మకం పొంగులు వారుతున్నాయి. పెదవుల మీద చిరునవ్వు కళ్ళలో ప్రతిబింబిస్తోంది. బలవంతంగా చూపుమరల్చాను.

''ఏమిటి అలా నిశ్శబ్దంగా చూస్తున్నారు?'' అతనూ నన్నే చూస్తున్నాడు.

''శ్యామలకి ముందుగా చెప్పలేదండి నేను వస్తున్నట్లు... ''

''ఫర్వాలేదు, కూర్చోండి. త్వరలో వచ్చేస్తుంది. ఆడవాళ్ళ షాపింగ్ ఎంతసేపు ...!'' హాయిగా నవ్వుతున్నాడు. నవ్వుతున్న ఆ చిలిపి కళ్ళలో బలమైన ఆకర్షణ. కానీ విసుగేసింది. ఏమిటా వెకిలి చూపు క్రొత్త అదీ ఏమీలేకుండా.

''నేను బెంగుళూర్‌లో వుంటాను. ఇంగ్లీష్ టీచ్ చేస్తూవుంటాను. ఫ్రీలాన్స్‌గా కమ్యూనికేషన్ వర్క్ షాప్స్ కూడా నడుపుతూ వుంటాను— ముఖ్యంగా ఇండస్ట్రీ వాళ్ళకి...'' నేనడక్కపోయినా చెప్పుకుపోతున్నాడు.

''అంటే?'' నాకంతగా అర్థం కాలేదు.

''అంటే— ఇంగ్లీషు భాష మన మాతృభాష కాదు కనుక క్లుప్తంగా వాడటం చాల కొద్ది మందికి తెలుసు. సూటిగా భావాన్ని, అర్థాన్ని ఎలా వ్యక్తపరచాలో నేర్పుతాను. ఇంకా నలుగురినీ ఆకట్టుకోవటానికి తెచ్చిపెట్టుకున్న గొప్పదనం, ఆలోచన ఒకటే అయినా పది రకాల పదజాలంతో వర్ణించటం, అవసరం లేని మాటల తోకల్ని తగిలించటం, వీటన్నిటి వల్ల చెప్పాల్సిన ముఖ్యమైన అర్థాలన్నీ ఎలా మరుగున పడతాయో, 'కమ్యూనికేషన్ గాప్' ఎలా ఏర్పడుతుందో బోధపరుస్తాను...'' చాల గంభీరంగా, స్వచ్ఛమైన ఇంగ్లీషులో, అమితాబ్ బచ్చన్ అంత హెవీ వాయిస్‌తో చెప్పుకుపోతున్నాడు.

"వెరీ ఇంట్రెస్టింగ్... మిమ్మల్ని ఇదివరకు చూడలేదు. ఇదేనా మొదటి సారి ఇక్కడకు రావటం?" ఇంకే మడగాలో తెలియక వేసిన ప్రశ్న ఇది.

"లేదండి— ఎన్నో సార్లు వచ్చాను యిక్కడికి. నాక్కావల్సిన వాళ్ళు పిన్నీ వాళ్ళే. ఇంకెవరూ లేరు. మిమ్మల్ని ఇదివరలో కలవ లేదు. ఎనీవే నైస్ టు హేవ్ మెట్ యు దిస్ టైమ్— చెప్పండి, ఏం తీసుకుంటారు?— టీ, కాఫీ...?"

"ఏమివద్దండీ! థాంక్స్..."

"లేదు తప్పకుండా ఏదైనా తీసుకోవాలి. ఐ విల్ గెట్ యు ఎ సాఫ్ట్ డ్రింక్" అతను లేచాడు. అబ్బా! ఎంత పొడుగు. చాల అందమైన విగ్రహం. నెమ్మదిగా, హుందాగా నడుచు కుంటూ ఇంట్లోకి వెళ్ళాడు.

అతను మాట్లాడే విధానం, స్వాభావికమైన హుందాతనం, చిలిపినవ్వు, అన్నింటినీ మించిన ఆ కళ్ళలో మెరుపు నన్ను అకట్టుకున్నాయి. నాలో కలుగుతున్న మైమరుపుకి నాకే సిగ్గేసింది.

చేతిలో ఆరంజ్ గ్లాస్‌తో తిరిగి వచ్చాడు. ఎంత ఠీవిగా, నిటారుగా నడుస్తున్నాడు. అతనిలో అవ్యక్తమైన అదోరకమైన గ్రేస్.

"తీసుకోండి" గ్లాసు ఇస్తున్నప్పుడు అతని బలమైన చేతివ్రేళ్ళు తగిలి నాలో ఒణుకు.

"థాంక్స్! మీరు అనవసరంగా శ్రమ తీసుకున్నారు— మీరు వెళ్ళలేదేం షాపింగ్‌కి" ఇతనితో ఏదో ఒకటి మాట్లాడాలనిపిస్తోంది.

"నాకు సాయంత్రం ప్రశాంతంగా గడపటం యిష్టం. ఒంటరితనం మనిషి ఆలోచనలకు రూపు తెస్తుంది."

"అవునండీ. ఇక్కడెంత బాగుందో చూశారా? ఈ రంగు రంగుల పువ్వులు, అస్తమిస్తున్న ఆ సూర్యుడు చిందిస్తున్న ఊసర వెల్లి రంగులు, తెల్లగా, పాలవెల్లువగా కదులు తున్న ఆ మబ్బులు చూస్తూ కాలం గడిపేయచ్చు. అమాయకంగా ఆడుకుంటున్న ఆ చిన్న పిట్టల్ని చూస్తూ వుంటే అదో రకమైన ఆనందం." నేనేం మాట్లాడుతున్నానో తెలిసిన తర్వాత ఓ రకమైన సిగ్గు ఆవహించింది.

"నిజమే! లయబద్ధంగా శబ్దాలు చేస్తున్న ఈ పిట్టలు, చిరుగాలికి మరుసవ్వడి చేస్తున్న ఈ మొక్కలు, ఈ నిశ్శబ్దాన్ని ఎక్కడ భంగపరుస్తున్నామోనని మృదువుగా సాగిపోతూ చల్లగా స్పృశిస్తున్న ఈ పిల్లగాలులు జీవితంలో ఎంతో మధురమైనవి" అతనూ పరవశంగా మాట్లాడు తున్నాడు.

ఆ మాటల్లో తెచ్చిపెట్టుకున్నతనం అసలు లేదు. "ఈ ప్రకృతి ఇచ్చే అందాలను అర్ధం చేసుకుని ఆస్వాదించే ఓపిక, కాలం చాల తక్కువ మందికి వుంది."

టాక్సీ ఆగిన చప్పుడు. "హాయ్ అనూ!" అన్న అరుపు.

## గేర్నికా

దిన పత్రిక ముఖంమీద
దేశాభ్యుదయపు
పికాసో "గేర్నికా" చిత్రం—
దేశ పటం పై
అదృశ్య హస్తాలాడుతున్న
చదరంగపు బలాబలాల మోహరింపులో
చిక్కిన శిథిల జీవితాలు
మృత్యు సర్పాల్లా పాకుతున్న రైళ్ళ
దంష్ట్రల్లో పేర్చిన చితుల చిటపటలు
చీకటి ఇంద్రుల బలవంతపు కౌగిలిలో
"రాళ్ళు" గా మోళ్ళుగా మిగిలిన
అహల్యల ఆక్రందనలు
ఆవేశంతో ముందుకొచ్చి
కాలిపోతూ రాలిపోతున్న
'ఉల్కల' ఆర్తనాదపు కేకలు
ప్రజాస్వామ్య గుడారంలో
నేతల ఇంద్రజాలాల విశేషాలు—

* "బహుముఖ" భావాలను
ముఖానికి పులుముకుని వచ్చి
సాయంత్రానికి చచ్చిపోయే దినపత్రిక
రేపు తిరిగి ఇదే ముఖచిత్రంతో
తలుపు తడుతుంది.
మళ్ళీ.........
మళ్ళీ....
మనం "నిద్ర" లేచేవరకు!

—పి. గణేశ్ బాబు

శ్యామల లోపలకు వస్తూనే "ఎంతసేప యిందే వచ్చి అన్నయ్యతో పరిచయం అయి పోయిందా! సారీ అన్నయ్య — అనుకున్న దానికన్నా ఆలస్యం అయింది" అంది.

"నీ స్నేహితురాలు వుండబట్టి కాలం ఇట్టే గడిచిపోయింది." చిరునవ్వుతో నా వైపే చూస్తు న్నాడు. ఇప్పుడు అతను అట్లా చూస్తుంటే నాకు చాల ఇబ్బందిగా వుంది. ఆ బలమైన చూపు ఒక రకమైన జలదరింపు కలిగిస్తోంది. శ్యామల ముందుకూడా అట్లా చూస్తాడేమిటి! ఏమన్నా అనుకుంటుందేమోనని కూడా లేదు.

శ్యామల గమనించినట్లుంది నా బాధ "అన్నయ్యా" గట్టిగా పిలిచింది.

"ఏమ్మా" ఒక్కసారిగా శ్యామలవైపు తిరిగాడు. ఆ విసురికి గ్లాసు క్రింద పడి ముక్కలయింది. అతను 'అరే' అంటూ ముందుకి వంగాడు. గ్లాసు పట్టుకుందామని అతనికి ముందే నేనూ వంగాను. అతని చేతులు బలంగా నా బుజం మీద పడ్డాయి. ఒక్క క్షణం గట్టిగా పట్టుకున్నాడు. మరుక్షణం "ఇయామ్ సారీ" అంటూ వెనక్కి తీసుకున్నాడు. నా పమిటి జారింది. చాల విసుగేసింది. లోనెక్ జాకెట్ వేసుకున్నందుకు నన్ను నేను తిట్టుకోవాల్సివచ్చింది. అతని వెకిలి చూపుకి అంతకు ముందున్న భావం అంతా కరిగి పోతుంది.

అతను క్రిందకు వంగి గాజు ముక్కలు తీస్తున్నాడు.

"నువ్వుండన్నయ్యా— నేను తీస్తాను. చలిగా వున్నట్లుంది. లోపలకు వెళ్తావా?" అంది శ్యామల. అతను లేచాడు. నా వైపు తిరిగి చేతులు జోడించాడు.

పెదవులు విచ్చుకంటే, కళ్ళునవ్వు తున్నాయి. "నమస్తే! రాధగారూ! మళ్ళీ కలుద్దాం" అతను లోపలకు వెళ్ళిన తర్వాత, శ్యామల నాకు దగ్గిరగా కుర్చీ జరుపుకుంది.

"ఏమిటి అనూ! ఆలోచిస్తున్నావ్! మా అన్నయ్య కంపెనీ నచ్చిందా? అన్నయ్యకు తెలియని విషయం లేదు. లైఫ్ ఈజ్ ఫుల్ ఆఫ్ ఫన్ విత్ హిమ్ ఎరౌండ్..." శ్యామల మాట్లాడుతూ వుంది. నాకింకా బుజం మీద అతని చేయి వున్నట్లే వుంది. జారిపోయిన పైట. గుచ్చుతున్న చూపు.

"...నువ్వు నమ్మలేవు అనూ! అన్నయ్యకు చూపులేదు. కళ్ళు కనబడవని ఎవ్వరూ ఊహించలేరు. అలాంటి కళ్ళు మనం ఎవరికీ చూసి వుండం. లైఫ్ అంతా కళ్ళలోనే వున్నట్లు కనబడే ఆ కళ్ళకు అసలు లైఫ్ లేదు. ఒక్కడే వుంటాడు బెంగుళూర్‌లో. తన పనులు ఇంకొకర్ని చెయ్యనివ్వడు. అందరి పనులూ చేసి పెడతాడు. కళ్ళులేని వాళ్ళకు భగవంతుడు ఏదో రూపంలో శక్తినిస్తాడు..." శ్యామల చెప్పుకు పోతోంది.

ఆ కళ్ళలోని తేజస్సు నా సంకుచిత భావాన్ని కాల్చివేస్తోంది.

*

వచ్చేనెల బహుమతి కథ — "బొట్టుబొమ్మలు" - భట్టిప్రోలు కృష్ణమూర్తి

# అమెరికా ఇల్లాలి ముచ్చట్లు -3-

కిరణ్మయి, HASBROUCK HEIGHTS, NJ.

వేసవి కాలం వచ్చిందంటే అమెరికాలోని ప్రజలంతా ఒక్కవెలుగు వెలుగుతారు. ఎప్పుడెప్పుడు బీచులకు వెళ్దామా అని అందరూ కాచుకూర్చునుంటారు. వాళ్ళయితే బికినీలు అవి వేసుకుని వళ్ళు చక్కగా కాల్చుకుంటూ, ఎవరెంత ఎక్కువ నల్ల బడ్డారో మాట్లాడుకుంటూరు. మనం అక్కడికి వెళ్తే ఏం కాలక్షేపం. బికినీలు వేసుకోమాయె. అలాగే చీర కట్టుకుని రెండుమూడు సార్లు వెళ్ళా. అందరూ నావైపే చూస్తున్నారేమోనని అనుమానం. సిగ్గూనూ. ఆయనొకాయన అన్నాడట చీరకట్టుకుని బీచికి వెళ్తే సిగ్గుగా వుండదూ అని. ఆవిడందట అదేం విడ్డూరమండీ. బట్టలన్నీ విప్పేసి గోచీ కట్టుకున్న వాళ్ళు సిగ్గు పడాలని కానీ, బట్టలన్నీ నిండుగా వేసుకున్న నాకేం సిగ్గూ అని. దేశకాల పరిస్థితులను బట్టి యీ సిగ్గూ ఎగ్గులూ, మానం మర్యాదలు కూడా మారుతూవుంటాయి. నేను కాలేజీకి వెళ్ళేటప్పుడు అబ్బాయిలతో నోట్సు కోసం మాట్లాడితేనే తప్పు. ఈమధ్య ఇండియాకు వెళ్ళినప్పుడు చూస్తే ఏ కాఫీ హోటల్లో చూసినా కాలేజీ స్టూడెంట్సే. ఆడా, మగా అంతా కలిసే మాట్లాడుకుంటున్నారు. ఇక్కడేమో చిన్నతనం నుండీ పిల్లలకు సిగ్గు, యిది తప్పు అని చెప్పనే చెప్పరు. పిల్లల ఎదుట తల్లిదండ్రులు ముద్దుపెట్టుకోవడం పిల్లలకు భార్యాభర్తలకు ఒకరిమీద ఒకరికి మమకారం వుందే అని చెప్పడమట — ఈ విషయం నేను రాస్తూంటే ముక్కుమీద వేలేసుకుని ఎంతమంది చూస్తున్నారో చూస్తున్నారా? ఇక్కడి సంఘమునకు అతీతంగా పిల్లలను పెంచటం చాలా కష్టం. మా అమ్మాయి చిన్నతనంలో బహు పెంకిగా వుండేది. ప్రతి దానికీ పేచీయే. ఇది తప్పు అంటే ఎందుకు తప్పు అని ఎదురడిగేది. ఇప్పటికీ తక్కువేం కాదు. మా అమ్మను మేము ఎప్పుడైనా ఇలా అడిగామా. ఒకచో అడిగినా మొట్టికాయ గుబుగుయ్యిమనేది. ఆ టైట్ ప్యాంట్‌లు, మినీ స్కర్ట్లు, షార్ట్సు, హాల్టర్సు మనకొద్దమ్మా అంటే ఎందుకు అని ప్రశ్న. జవాబేమని చెప్పాలో పాలు పోయేది కాదు. అందరూ నిన్నే చూస్తారు. నీ పైన కామెంట్స్ చేస్తారు. ఆడపిల్ల బుద్ధిగా ఒంగి మణగివుండాలి అంటే జూలో జంతువును చూసినట్లు, త్రేతాయుగపు మనిషిలాగ చూసేది. ఆ చూపుల్లో, మరి వాళ్ళందరూ వేసుకుంటున్నారుగా వారికి లేని భయం, మర్యాద నాకెందుకూ అని. అలా డ్రెస్సు వేసుకున్నందువల్ల తప్పేమీ కాదు అని నా పాఠం నాకే వప్పచెప్పేది. మరి ఈ పిల్లలను ఎలాగ పెంచడం. అందరిలా వుండకపోతే స్కూల్లో తెగ వేధిస్తారు కానీ విచ్చలవిడిగా వదిలేద్దామా అంటే నా మనస్సు ససేమిరా ఒప్పుకోదు. ఇవన్నీ మగవాళ్ళకేమి తెలుస్తాయి. బీచులకు పోయి ఇతరులను కళ్ళార్పకుండా చూడవచ్చు కానీ, తమ భార్యలు మాత్రం అలా ఉండకూడదట. ఇదేం Double standard!! బయట ఆ వారాల్లో మన మగవారికి మార్పు వచ్చినా లోపల మాత్రం ఇతిహాసాల్లోని జీవితే. ఒకవేళ ఈ వేదన భరించలేక argument చేస్తే మిగిలేవి వేరే పడకలు డైవర్సులూను. అసలైతే ఈమధ్య ఈ డైవర్సు కేసులు కూడా ఎక్కువవుతున్నాయి. ఆడదానికి డబ్బు స్వాతంత్ర్యము, తన కాళ్ళమీద తాను నిలబడే శక్తి వచ్చినాక ఇవి ఎక్కువయ్యాయి. డైవర్సు పొందిన ఇండియన్ మగవాళ్ళు వెంటనే ఇండియాకు వెళ్ళడం, ఎవరినో ఒకరిని చేసుకు రావడం జరుగుతున్నాయి. అమెరికాకు వెళ్ళడానికి తహతహలాడే ఆడవాళ్ళు, వాళ్ళనిచ్చే తల్లిదండ్రులూ ఎక్కువే. అదే డైవర్సు యిచ్చిన ఆడదానికి పెళ్ళికావడం చాలా కష్టం. ఆమెలో ఏమి తప్పు లేకపోతే అతనెందుకు వదిలేస్తాడూ అని సవాలక్ష ప్రశ్నలు. ముఖ్యంగా ఆడవాళ్ళే. ఇది ఇంకో Double standard. మనమంతా Foreign, Foreign అని అంతా వేషభాషలు మార్చుకోవడములో ముందంజ వేశాము కానీ, వాటివల్ల వచ్చే పరిణామాలను అర్థం చేసుకోవడములో మాత్రం వెనుకడుగే. ఈ సమస్యకు పరిష్కారం మీరు కాదు కదా. ఎవ్వరూ చెప్పలేరు. ఎందుకంటే మనం పుట్టిన వాతావరణం వేరు. పెరుగుతున్న, నివసిస్తున్న వాతావరణం వేరు. అయితే ఇక్కడి వాతావరణంలో పుట్టి, ఇక్కడే పెరుగుతున్న వారి అభిప్రాయాలు, కట్టుబడులు వేరుగా వుంటాయి. నాకేమో మనదేశ కట్టుబాట్లే బాగున్నాయనిపిస్తుంది. ఏది ఏమైనా కుటుంబం, సంసారం, సంఘమునకు మనలో ప్రాముఖ్యత హెచ్చు. నియమాలూ ఎక్కువే. అప్పుడే స్థలమయిపోయింది. ఇక ఉంటా.

ఇందులోని అభిప్రాయాలు రచయిత్రి స్వంతంవి. ఎవరికీ అన్వయించవు.


**Now We Do on the Premises**
Professional quality transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**
From PAL (for India/Pakistan) to NTSC (for U.S.) or NTSC to PAL

• NO FLICKERING • NO COLOR DROP
• COPY AS GOOD AS THE ORIGINAL
Transfer done within 24 hours
at Very Competitive Rates

Also
Now Available
Video Movies
in
PAL System




Ask for Belani
**R.K. VIDEO DUB INC.**
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
(718) 639-2881 • (718) 779-5144 (Near Deluxe Cinema)
SHIPPING CHARGES REIMBURSED

Pandit Venkata N Kanumalla,PH.D.



# CREATION OF WORLD

According to Srimad Bhagavatam*, a long time ago, the great Kumāra, Sanat Kumāra asked Lord Sankarshana about the creation of this world. That time Lord Sankarshana was meditating on the Supreme Lord Vāsudēva and he replied as follows : "When all the worlds (see infra) get submerged at the time of dissolution, Lord Nārayana will be the ONLY person enjoying His Yoganidra (Divine sleep) on his bed of Ananta (the seven headed snake). Then there will be only one dimension, TIME. When Lord 'comes out' of his sleep, He will focus on creation of the World".

So, it happened. When Lord Nārāyana came out of his sleep, His attention became focussed on the delicate matter of creation of the world. In the mode of His Rajō Gnāna (Divine concentration and knowledge), a lotus flower came out from His navel. The Supreme Lord entered into the flower as Paramatma, and when He so entered, the personality of Brahma emerged from the flower. Brahma was wondering what to do for many years, sitting at the center of the lotus. Finally he entered the stem of the lotus to know his and the lotus's origin and his whereabouts.

Having failed to achieve anything meaningful in his search, he came up to the center of the lotus again and went into samadhi (penance). After hundreds of years of his meditation, he could see the Supreme Lord, who was within himself. He could also see the Supreme Lord Narāyana, resting on the snake-bed in all His divine glory. Brahma saw the feet of Lord Narayana , and also the navel of the Lord from where the lotus (on which he was seated) has emerged. Brahma, thus could see the Lord within himself, all around him and all over himself - "Sarvam Jagannadhamayam". As oon as Brahma realised this, he was enpowered by Lord and got the strength to create the worlds. He created the fourteen worlds for occupation by different living creatures.

First, Brahma created the four great sages, namely Sanaka, Sananda, Sanātana, and Sanat Kumāra. The four sages became very much devoted to the service of the Lord and expressed their unwillingness to have any progeny. Brahma became so angry with this, that he could not control it. His anger came"out" in between his eyes, as a child with blue and red colors ("Nīlalōhita"). Since that child cried so anxiously to know his place and name, Brahma called him 'Rudra' and named him as the chief of all heavenly personalities. His places of residence were 'given' by Brahma as the heart, the senses, the air, the air of life (breath), the fire, the water, the earth, the sun, the moon, and austerity. Rudra is also having eleven other names and the corresponding consorts.

Then Rudra created many powerful and devastating offsprings, who began to devour the entire universe. Brahma stopped Rudra from furthur creation and advised him to do penances. To make the world populous, Brahma got ten sons : Mārichi, Atri, Angīra, Pulastya, Pulaha, Kratu, Bhrugu, Vasishta, Daksha and Nārada. Brahma thereafter created Manu, named Swayambhuva, and his wife Satarupa. Many and his wife gradually increased the human population. The sons of Brahma who are also called Prajapathis, furthur increased the human population. So also the great sage Kashyapa.- for non-human population. Kashyapa begot all the heavenly personalities thro' his wife Aditi; all the demons thro' his wife Diti, all snakes and other animals from another wife, Kadra, and all birds from another wife, Vinata.

Thus the seven upper worlds, namely Bhūloka, Bhuvarlōka, Suvarlōka, Maharlōka, Tapōlōka Janalōka, and Satyalōka, and the seven worlds below our Bhūlōka, namely : Atala, Vitala, Sutala, Talatala, Rasātala, Mahātala, and Pātala are now occupied by different living creatures.

*Srimad Bhagavatham is considered as the authority on Hindu religion and mythology.
(This is the third of a series of articles to be published by "Telugu Jyothi", written by Pandit Venkata N Kanumalla, Ph.D. who works as a priest in the Hindu Temple, in addition to his regular job elsewhere. - Ed)


## BHAGAVATULA CHARITABLE TRUST, YELAMANCHILI

PROGRESS OF GRAMA AROGYALAM (RURAL HEALTH CENTER) - A COMMUNICATION

Period covered: Nov.'84 - Apr.'85.

1. Project proposal to encompass health education incorporating i) video presentation ii) 4 units of mobile clinics for 100 villages has been revised.
2. This project has been accepted for funding by The Ford Foundation after a report from a two-member team. Director of Interpares (Ottawa) has given his green signal in principle.
3. Dr. Subrahmanyam, an Ayurvedic doctor and Mrs. Malleswari, a nutritionist are continuing their services in various domains of medicinal council. The immunization drive in collaboration with the State Health Department has so far immunized over 300 children.
4. Prof. V. Ramalingaswamy, Director General of Indian Council of Medical Research will be reviewing the progress of the project.
5. Dr. T. Charndrasekhara Rao has recently been reported to this project. Search is on for qualified and committed persons for recruitment to the project.

— BCT.




ఒకసారి విజయనగర మహారాజుగారు. నడిమింటి మంగళేశ్వర శాస్త్రిగారితో మాట్లాడుతూ "అదేమిటండీ! మీ ఇంటి పేరు నడిమింటి వారనడం చాలా విచిత్రంగా ఉన్నది. ముందు ఇల్లు కాకపోయె. వెనుక ఇల్లు కాకపోయె సరిగా నడిమిల్లు ఏమిటండీ!" అని హేళనగా నవ్వారట.

నడిమింటి మంగళేశ్వర శాస్త్రిగారు మందహాసం చేసి "ఏదోలెండి! నడిమిల్లు అంత విలువైనది కాదనుకోండి అయినా పూసపాటి చేయదా మహారాజా!" అన్నారట. (మహారాజావారి ఇంటి పేరు పూసపాటి వారు) రాజావారు ఈ చమత్కారానికి చాలా సంతోషించారట.

ఒకరోజున ఒక ధనవంతుడు బెర్నార్డ్ షాను తన ఇంటికి విందుకు పిలిపించాడు. విందు తర్వాత ఫిడేల్ కచేరి వినడానికి కూర్చున్నారు. ఆ ధనవంతుడు షా వద్దకు వచ్చి "కచ్చేరి బాగుందా?" అని అడిగాడు.

"ఈ కచ్చేరి చేస్తున్నతన్ని చూస్తే నాకు రాబర్ట్ బ్రూస్ జ్ఞాపకం వస్తున్నాడు" అన్నాడు షా.

ఆ ధనవంతుడు ఆశ్చర్యపడి "రాబర్ట్ బ్రూస్ సంగీతవిద్వాంసుడుకాదే!"అన్నాడు.

"ఈయన మాత్రం సంగీత విద్వాంసుడా?" అన్నాడు షా వెంటనే.

—బద్దిగం పాండురంగారెడ్డి, కరీంనగర్


# VUTHOORI KASHINATH, M.S.

*INSURANCE AND FINANCIAL SERVICES FOR INDIVIDUALS AND PROFESSIONALS*

**CURRENTLY SERVING PROFESSIONAL AND BUSINESS PEOPLE FROM INDIA.**

EXPERT ADVICE ON
*LIFE INSURANCE, DISABILITY INCOME, RETIREMENT INCOME, ESTATE PLANNING PROFESSIONAL CORPORATIONS AND ALL YOUR OTHER NEEDS.*

**CALL (201)836-4932, (212)867-4743**
P.O BOX 164, TEANECK, N.J. 07866.

UNCUT FULL LENGTH ORIGINAL TELUGU MOVIES
VHS VIDEO CASSETTES

*"KONTE KODALU" "SWAPNA" "DISCO KING"*
*"KORIKALE GURRAALAYITHE"*
*"CHANDI PRIYA" "SRIMATHI KAVALI"*

For Special Rate on all Six Movies,
**Contact Kashinath**

B R A I N   T E A S E R S   (August 1985)   By "SUBBARAO", Bronx, NY.

(THIS IS NEW SERIES CONTRIBUTED BY ONE OF OUR MEMBERS. TO SOLVE THESE TRICKY PROBLES YOU MAY HAVE TO USE SOME KNOWLEDGE OF MATHEMATICS AND PURE COMMON SENSE. YOUR COMMENTS AND SUGGESTIONS ARE WELCOME. YOUR CONTRIBUTIONS ARE ALSO ANTICIPATED...... Editor)

1. Two groups of birds are flying the sky, one above the other below it. A bird in the top group said," Hey, look! If one of you join us, we will be double in number to you." In reply, a bird in the other group said, "If one of you join us, we will be equal in number." How many birds are in each group?

2. Once upon a time, in India, there was this notorious bandit who had eluded repeated attempts by the King's army to capture him. The bandit had a reputation as being very intelligent, clever and cunning. One day, finally, he was captured and produced in the King's court. The king wanted to test his prisoner's intelligence. He said to the bandit, " We have heard of your reputation as being very clever. We like to give you one chance to prove it. Make a statement. If it is true, you will be hanged till death. If it is false, you will be shot by the firing squad." The bandit made a statement and got freed. What do you thing the bandit could have said?

3. Once upon a time, in India, there was this devotee who went to Madurai and visited three temples. He had a certain number of gold coins with him. He gave some of the coins, as a donation in the offering plate at the first temple. To his pleasant surprise, he found, after he came out of the temple, tht the remaining gold coins in his possession doubled in number. He felt elated and blessed and went to visit the second temple. He gave away same number of coins as in the first and again after leaving the temple the same miracle happened. At the third temple he gave away the same number of coins as at the other temples and found that he was left with no more gold coins. How many gold coins did he start with? How many did he give away at each temple?

4. Do you all know how the old fashioned weighing scales work? It has a balance beam hung in the middle and two balancing pans hanging down by threads from either end. I hope you do, because I have a nice teaser for you. There is this merchant who has only four different weights. With these four, using those old fashioned scales only once, he can exactly weigh out and dispense any number of pounds from one to forty. Can you figure out what those weights are?

5. Fill in the next number ( or two numbers)
   (a) 1 7 19 37 61 __ ___
   (b) 1 2 4 6 7 18 10 54 __ ___

6. This couple on their tenth wedding anniversary, were admiring how much they understand each other, know each other and had seen each other in all possible situations. After a while, and a few drinks later, they turned a little bit tipsyand silly, when the wife said, "You know, dear, you can never see me in this state." The husband began to think and got frustrated as he was not able to figure this out. He got upset that his wife was holding out on him, only to be relieved when she had finally told him the answer. Do you know the answer?

7. This is a word we are looking for. FIRST IS LAST AND YOU ARE IN THE MIDDLE. What is it?

(FOR ANSWERS AND THE METHODS TO SOLVE SOME OF THE PROBLEMS SEE IN THE NEXT ISSUE.)

---

## నీతి శాస్త్రము

శ్లో. రాజవత్పంచ పర్షాణి దశవర్షాణి దాసవత్ ।
ప్రాప్తేతు షోడశేవర్షే పుత్త్రం మిత్త్రవదాచరేత్ ॥

తా. పుత్రుని ఐదేండ్ల పర్యంతరము రాజువలెను. పిమ్మట పదేండ్ల పర్యంతరము దాసునివలెను పదియారేండ్లు స్నేహితునివలె చూడవలయును.

శ్లో. మూదుషకశ్చ క్రియాశూన్యో నికృష్టో దీర్ఘకోపనః ।
చత్వారః కర్మచండాలా జాతిచండాల ఉత్తమః ॥

తా. పరులను దూషించువాడు కృషి (పని) చేయనివాడు అతిలోభము గలవాడు దీర్ఘక్రోధము గలవాడు, వీరు నలుగురు కర్మచండాలురు. వీరికంటె జాతిచండాలుడుత్తముడు.

# తెనుగువారి ఆచార వ్యవహారములు

-పండిత వేదాల రంగాచార్య స్వామి*

మన ప్రాచీనుల కాలం నుండియు తెలుగు వారి ఆచార వ్యవహారములకు ఒక విశిష్టమైన స్థానం కలదు. ఈ ఆచారములన్నియు ఆరోగ్యకరములు, ఆనంద దాయకములు. మన ఆచార వ్యవహారములకు పండుగలు విశిష్ట స్థానములు. భారతదేశము కర్మభూమి. అట్టి తపోభూమిలో జన్మించిన ప్రాచీనులందరు మహర్షులచే నిర్ణయించబడిన ధర్మములను, సదాచారములను సక్రమ పద్ధతిలో క్రమశిక్షణతో పాటించుట ముదావహము. మన ఋష్యాదులు ధర్మ శాస్త్రములను రచించి భావి మానవుల జీవయాత్ర సుగమముగా నుండుటకు ఎన్నియో పద్ధతులను, కట్టుబాటులను ఏర్పరచి, స్వయముగా తామాచరించి మనకు ఆదర్శప్రాయులైరనుట నిర్వివాదాంశము. కవులు మన ఆచారవ్యవహారములను, సంప్రదాయములను సడలి పోకుండా తమ కావ్యముల యందు పొందుపరచి, భద్రపరచిరనుట నిస్సందేహము. భారత, రామాయణ, భాగవత, భగవద్గీతాది పురాణేతిహాసములందును, కావ్యములందును, మనకు సంప్రదాయ ఆచార వ్యవహారములు కోకొల్లలుగా గోచరించు చుండును. తపోమనీషులాధ్యాత్మికముగను, రాజకీయ పరిజ్ఞానము కలవారు రాజకీయ, సాంఘికములగు ఆచార వ్యవహారములను తమ గ్రంథములందు పొందుపరచి, బహుళ ప్రచారములను గావించిరి.

శ్రీమద్రామాయణము: భారతీయ సంస్కృతి సంప్రదాయములకు, ఆచారములకు పుట్టినిల్లు. అందు ఎన్నియో ఆచార వ్యవహారములు దృగ్గోచరములగును. రాముడు దేవుడు అను మాటను విస్మరించి, మానవుడుగా జన్మించి, ఆచారములను పాటించి భావి తరముల వారికి ఆదర్శవాది యయ్యెను. ఇందు కొన్ని: 1. సత్యవాక్పరిపాలన, 2. పితృ వాక్పరిపాలన, 3. గురు జన విధేయత, 4. భగవద్భక్తి, 5. బంధు ప్రీతి, 6. జితేంద్రియత్వము, 7. సాధుజన రక్షణ, 8. అహింసా ప్రవర్తన, 9. తల్లిదండ్రుల ఇష్టముపై వివాహమాడుట, 10. సోదర ప్రీతి, 11. అనాథ సంరక్షణ, 12. ఏకపత్నీ వ్రతము, 13. అతిథి - అభ్యాగతుల ఆదరణ, 14. యజ్ఞయాగాది సంరక్షణ, మొదలగునవి తానాచరించి మనకు దారిచూపినవి.

భారతము: అన్నదమ్ముల యందలి అసూయాద్వేషములచే కురుక్షితిపతి - వంశనాశనము చెందుట గోచరించును. ధర్మపరులకు జయము, అధర్మ పరులకు నాశనము కలుగుననుటకు కురుపాండవుల చరిత్రయే చక్కని తార్కాణము. ధర్మాధర్మ సంఘర్షణయే భారతమందలి ప్రధానాంశముగా చూపి ధర్మాచరణము ప్రధాన కర్తవ్యమని నిరూపించెను.

భాగవతము: ఇందు భగవత్సంబంధమైన చరిత్ర కలదు. జీవాత్మ - పరమాత్మల సంబంధము, పూర్వజన్మ వృత్తాంతము, మంత్రానుష్ఠానము, జపానుష్ఠాన యోగములు ఇందు గోచరించు చుండును. జీవాత్మ - పరమాత్మ అనుగ్రహమునకై నియమ బద్ధమైన జీవితమును గడిపి, క్రమశిక్షణలతో యోగాభ్యాసమునవలంబించి తరించవలెనని సూచింపబడుచున్నది. యోగానుష్ఠానము వలన శారీరక మానసిక పుష్టులు కలిగి ఆయుర్వృద్ధి కలుగుట నిర్వివాదాంశము.

భగవద్గీత: భగవంతుడగు కృష్ణ పరమాత్మచే అర్జునునకు ధర్మోపదేశములు గావింపబడిన గ్రంథము గాన దీనికి భగవద్గీత యని పేరు. జీవాత్మలకు పరమాత్మ అతీతుడనియు, ప్రాణులు తమ తమ ప్రారబ్ధ కర్మలచే పుట్టుచు చచ్చుచుందురనియు, ప్రతివారు కర్మానుభవమును పొందవలెననియు, జీవులు అస్వతంత్రులనియు ఇందు సూచింపబడినది. జీవులు తాము నిమిత్త మాత్రులనియు, తాము చేయు కర్మలన్నియు భగవత్సంకల్పములనియు, కావున సకల జీవులు సద్ధర్మాచరణము గావించి పరమాత్మను యజించి, అనుగ్రహమును పొంది తమ తనువులను చాలింపవలెనని మనకిందు గోచరించును. సకల ప్రాణులు తమ మాన ధన ప్రాణములు సర్వస్వము భగవంతునకర్పించి జపతపానుష్ఠానములచే భగవంతుని మెప్పించి జన్మరాహిత్యమును పొందవలెననునది ఇందలి ముఖ్యాంశము. సత్సాంగత్యము, సద్ధర్మానుష్ఠానము, మానవసేవ మాధవ సేవకు మూలమని ఘంటాపథముగా ఇందు చాటబడియున్నది. దేహత్యాగానంతరము ఆతని ఆత్మకు సంబంధించిన దృగ్గోచరము గాని ఆత్మతత్వము ఇందు పొందుపరుపబడినది. జీవులు జీవయాత్రకు, భుక్తి ముక్తి మార్గములకు సంబంధించిన సన్మార్గమును భగవంతుడగు కృష్ణుడు మనకు తేటపరచెను. గీత యనగా త్యాగమని యర్థము.

పండుగలు: మన పండుగలు మన సాంఘిక ఆచారములకు నిలువుటద్దములు. ఇవి ఐహికాముష్మికములకు సంబంధించినవి. ఇందు ఆరోగ్యసూత్రములకు సంబంధించిన విషయములే ఎక్కువ గలవు. ఈ పండుగలందు ఆయుర్వేద సిద్ధాంతములన్నియు పొందుపరుపబడినవి. వీటివలన శారీరక మానసిక పుష్టులు, ఆత్మశాంతి, ఆయుర్వృద్ధి కలుగుననుట నిర్వివాదాంశము. పండుగలలో ఉగాది, సంక్రాంతి, దీపావళి, వినాయక చతుర్థి ముఖ్యములు. ఋషితుల్యులగు మన పూర్వీకులు మిక్కిలి యోచించి మన శ్రేయోభివృద్ధికై, ఆత్మశాంతికై దైవిక మానుషికములగు వైదిక ప్రక్రియలను విశదీకరించి, సంపుటీకరించి మన కందుబాటులో నుంచిరి. భగవదారాధన, భగవత్సమర్పణము మొదలగునవి దైవికములు. జాతకర్మ, నామకరణ, అన్నప్రాశన, చౌల, ఉపనయన, వివాహాదులు మానుషికములు. పండుగల వలన బంధుజన సమాగమము, అభ్యాగతుల ఆదరణ, ఐకమత్యము, పరస్పర సహకారము, హితోపదేశములు మొదలగునవి సమకూరుటకు అనువుగా నున్నవి. మానుషికములైన వాటి వలన కూడా అట్టి అనుభూతులు కలిగి, సంఘీభావము పెంపొందుటకు వీలు కలుగు చున్నవి. కావున, దేశకాల పాత్రములననుసరించి, మన ఆచార వ్యవహారములను పాటించుటకు ప్రయత్నించుట మన విధిగా గుర్తించుట మన ప్రధాన కర్తవ్యము. దైవికములగు పుణ్యక్షేత్ర సందర్శనము వలన ఐహికాముష్మిక వైజ్ఞానికముగా మనకు సహకరించుట నిర్వివాదము.

కావున, మన ఆచార వ్యవహారములను పాటించి ప్రచారము చేయుటకు గుడులు, బడులు, సత్సంగ సమావేశములు ప్రధాన సాధనములుగా గుర్తించి మనము వాటిని అభివృద్ధి పరచిన, మన భావితరము వారికి అందుబాటులో నుండునట్లు చేయుట మన ప్రధాన కర్తవ్యము. ఇట్టి సత్కార్యముల నాచరించుట ఒకే వ్యక్తికి సాధ్యపడదు కావునను, మానవుడు సంఘ జీవి కావునను, మన సంఘమును గట్టి పరచి, సంఘాభివృద్ధికి పాటుబడుట మన విధులలో ముఖ్యమైన విధిగా భావించుట ప్రధాన కర్తవ్యము. -(ఐదవ తెలుగు సమ్మేళనములో సమర్పించబడినది)

* శ్రీ పండిత వేదాల రంగాచార్య స్వామి గారు ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉభయ భాషాప్రవీణ పట్టభద్రులు. కవులు, రచయితలు, చరిత్ర పరిశోధకులు. వాస్తు శాస్త్ర, జ్యోతిష, మంత్ర, యంత్ర, నాడీ శాస్త్రములందు ప్రవేశము కలదు. ఆగమ శాస్త్ర, ధర్మశాస్త్ర, వేదాంత శాస్త్రములయందు నిష్ణాతులు. దైవికములైన పూజలు, కుంభాభిషేకము, మానుషికములైన అన్నప్రాశన, నామకరణ, జాతకర్మ, వివాహాది శుభకార్యములు జరిపింతురు. భక్తి ప్రచారమే వీరి ధ్యేయము. యజ్ఞ యాగాది క్రతువులన్నియు జరిపింతురు. ప్రస్తుతము వీరి నివాసము చికాగో నగరము. ఫోను: (312) 844-2252.

# తెలుగు సంస్కృతి - జానపద నృత్యసంగీతాలు

సంకలనం: గుత్తికొండ రవీంద్రనాథ్

నూతన భావము, నూతన చైతన్యము, నూతన జీవకళ కలిగినదే నిజమైన కళ. కళాపూరితమైన జానపద నృత్య సంగీతాలు మన తెలుగు సంస్కృతిలో ఒక ప్రత్యేక స్థానం వహిస్తాయి. ఇవి జానపదుల రుచులను, అభిరుచులను వ్యక్త పరుస్తూ మనస్సుకు ఆహ్లాదకరంగా వుంటాయి. పగటి వేషాలు, తోలు బొమ్మలు, యక్షగానాలు వీటికి నిదర్శనాలు. పశువులను తోలుతూ, పొలములో విత్తనాలు, నాట్లు వేస్తూ, కలుపు దీస్తూ, కోతలు కోస్తూ, ఇండ్లలో వడ్లు దంచుతూ, పిండి విసురుతూ, తోటలలో మంచెల మీద పాడే పాటలు, పదాలు జీవితంలో అనేక సన్నివేశాలను చిత్రిస్తాయి. లాలి పాటలు, జోల పాటలు, ఏల పాటలు, దరువులు, అప్పగింత పాటలు, మంగళ హారతులు మొదలైనవి యీ కోవకు చెందుతాయి. భజన కీర్తనలతో కూడిన కోలాటము, చెమ్మ చెక్కలు ఆధ్యాత్మిక జీవితాన్ని వ్యక్త పరుస్తాయి. బొబ్బిలి కథ, బాల నాగమ్మ కథ మొదలైనవి చెప్పే కురవలు అను ఆటవిక జాతివారు వర్ధిల్ల జేసిన 'కురవంజి' నృత్యము, గజ్జెలు, పిల్లనగ్రోవి, నాగస్వరము, చిరుతలు, తాంబూర, అందెలు, తాళాలు, కొమ్ము, కోలలు, జమిడికలను ఉపయోగించుతూ బుడబుక్కల వారు, పిచ్చుకగుంటలు, దాసరులు, జంగములు, భాగవతులు, బాలసంతులు, వీర ముష్టులు, లంబాడీలు, కోయలు మొదలైన వారు మేళ్ళాలిపిన సాహిత్యం, సంగీత నృత్యాలు దాదాపు అంతర్థాన మౌతున్న క్షీణపరిస్థితిలో వున్నాయి. ఇటువంటి తెలుగు ప్రజల జీవితానికి ప్రతిబింబాలు కాగల కొన్నింటిని యీ క్రింద నుదహరించడం జరిగింది:

> ఏడవ ఉత్తర అమెరికా
> తెలుగు సమ్మేళనము,
> లాస్ ఏంజిలస్ లో
> జరిగినది.

1. శిశువును ఓదార్చుటకు పాడు లాలి పాట:

"చందమామ రావె - జాబిల్లి రావె
కొండెక్కి రావె - కోటి పూలు తేవె
బండెక్కి రావె - బంతి పూలు తేవె
తేరు మీద రావె - తేనెపట్టు తేవె
అన్నిటిని తేవె - అబ్బాయి కియ్యవే
నట్టింట పెట్టవే - నా మాట వినవే
వచ్చి బాబుకు ముద్దిచ్చి పోవే."

2. ఆట పాటలు, భజన కీర్తనలు:

"గొల్లవారి వాడలకు కృష్ణమూర్తీ నీవు
యేమి పనుల కొచ్చినావు కృష్ణమూర్తీ
పాల కొరకు వచ్చినానే గొల్ల భామా మంచి
పాలు బోసి నన్ను బంపు గొల్ల భామా"

"వానాలు కురవాలి
వరిచేలు పండాలి
మా కొట్లు నిండాలి
బుడుగో బుడుగు"

"కాళ్ళాగజ్జా, కంకాళమ్మా
ఏకుల చుక్కా, వెలగా మొగ్గా
కమ్మని తోటా, నిమ్మల బావి
పచ్చని అడుగూ, కుచ్చుల పొదలూ
తెల్లని పూలూ, తియ్యని పాలూ
కాళ్ళూ తీసీ, కడుగ బెట్టూ."

"ఒప్పుల కుప్పా
ఒయ్యారి భామా
సన్న బియ్యం
చాయ పప్పు
గూట్లో రూపాయి
నీ మొగుడు సిపాయి"

"తారంగం తారంగం
తాండవ కృష్ణా తారంగం
ముద్దుల కృష్ణా తారంగం
మురహరి కృష్ణా తారంగం
వేణు నాదా తారంగం
వెన్నెల దొంగా తారంగం
తారంగం తారంగం"

3. కాయ కష్టము చేయుచూ పాడు పాటలు:

"సముద్రమే ఈదాడు చలిలేక సిరిస్వామి
విసమునే మింగాడు వెరవకా విస్సన్న
వరదనే ఆపాడు కరములా రావణుడు
కొట్టరా ఆ చెట్టు నెట్టరా ఆ గుండు"

"తిరగవే మాయింట తిరగలీ ఈ ప్రొద్దు
తియ్యనీ కుడుములు నెయ్యితో వుడుకంగ
కుండలో కవ్వము కులికి తిరిగిన యట్లు
బొమ్మ తోడా సారె దిమ్మ తిరిగినయట్లు
గుండాన బొంగరము కుడిచే తిరిగినయట్లు."

"సువ్వి సువ్వి రామచంద్ర, సువ్వి సువ్వి రామచంద్ర
సువ్వి సీతమ్మ మాకు శుభములివ్వమ్మా
పసిడి రోకళ్ళు పట్టి భామలపుడు సువ్విదంప
కనుల పండువాయె కౌసల్యకపుడు"

"తాలకర్లు తాంగి చూచె సిరిసిరి మువ్వా
మొలకలు మొగమెత్తె సిరిసిరి
చాళ్ళ సాగిన పైరు సరిపొట్ట వేసాలె
పండనా పంటలు పాతళ్ళు నిండాలె
మిడత పోటడకుండ మేడోలు నడపాలె
సాను మేసిన కోడె నేవళంగాస్తాది
ఆ కోడె తాకితే అరచి పండును భూమి."

4. తీరిక సమయంలో పాడే పాటలు:

"రామ లాలీ, మేఘశ్యామ లాలీ
తామరస నయనా, దశరథాతనయ లాలీ
చిన్న ముద్దుల నాన్నా, సిరుల ముద్దుల నాన్నా
వెచ్చవెచ్చని పాలు, ఇచ్చ మీరగ త్రాగి
కుచ్చుల్ల పొత్తికల, ముచ్చటగ పవళించు."

"కస్తూరి రంగరంగా, నాయన్న, కావేటి రంగరంగా
దేవకీ గర్భమందు, కృష్ణావతారుడై జన్మించెనూ,
నేలపై బిడ్డయపుడె, ఆ చిన్నబాల, కావు కావనుచు
పోతేల్ల మేలుకొనగా, కిలకిలా కేరింతలాడ సాగె
రేపల్లె చంద్రుడమ్మా, ఈ బిడ్డ మా పిల్లి మదనుడమ్మా
నవనీత చోరుడమ్మా, ఈ బిడ్డ నంద గోపాలుడమ్మా."

5. యువతీ యువకులు పాడు పాటలు:

"చిన్న గన్నేరు పువ్వు చీర గట్టిన దాన
చిలుకరెక్కల రైక బిగియ దొడిగిన దాన
కుదురు పాపట తీసి కురులు దువ్విన దాన
నుదుట కస్తూరి కాయ చిదురు పెట్టినదాన."

"ఓరోరి బండివాడ
ఒంటెద్దు బండివాడ
నిలుపు నీ బండి
ఆపు నీ బండి."

"తలుపు తీయవె భామా - నే ద్వారక ధాముడనే భామా
జాజి పువ్వుల సరములు తెచ్చితి - గొజ్జగ పువ్వుల గుత్తులు తెచ్చితి
జాజి పువ్వులవి సత్యకు కావలె - గొజ్జగ పువ్వులవి కోరును రుక్మిణి
ద్వారకకే యెడదారులు లేవోయీ."

"ఉల్లాసముతో గృహమున రఘువల్లభునీ యుంచి
చల్లచల్లగా జారిరి, సీతాసఖులెల్లరు, రామచంద్రా
నెలత యుందుమా, నీవని చెప్పుచు, తలుపు తటాలున జేర్చి
పలపల నడవగ, జానకి వణక సాగెను, రామచంద్రా
తలుపు దగర, సీత గుండెలు, తటతట సుడి దిరుగా
సిగ్గు చెండాడగా, స్రుగ్గి మగ్గి సలయి, భయపడె, రామచంద్రా
అంగుళిగల, రత్నపుటుంగరమట్లు, దొరలించి
అంగనవో, నా యుంగరమదే, అందింతువె, యనె రామచంద్రా."

"నిలువజాలని చాళిని తూలుచు, కలికిరో నిను కలియ వచ్చితిని,
పలుకులను పన్నీరు చుక్కలు చిలుక పలుకగదవే
పచ్చి తేనెలు పొంగి వరదలు పారి నీ చిగురాకు వాతెఱ,
వెచ్చవెచ్చగ ద్రాగనిది నా విరహ దాహము తీరుటెటులో."

(212) 565-6516

OPEN 7 DAYS

# ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

MAIL ORDERS EXUCETED PROMPTLY

BIGGEST EXPORTER OF 220V APPLIANCES TO INDIA

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

# అమ్మ - సౌభరి

"సార్- ఈడు పారిపోతుంటే పట్టుకొచ్చాం సార్."

ఎదురుగా ఓ లావుపాటి కుర్రాడు. అతను పారిపోతుంటే పట్టుకొచ్చిన వానర సైన్యం.

"నీ పేరేమిటి?"

"ముత్తయ్య సార్." ముత్తయ్య తప్ప, తతిమ్మా పిల్లలంతా ఏకకంఠంతో చెప్పారు.

ముత్తయ్య, దొబ్బగా, నల్లని కొండరాయిలా వున్నాడు. కాకీ నిక్కరు, బనీను చెదరిన జుత్తు రూపాయంత గుండ్రటి కళ్ళు. మొహమంతా చెమట. కళ్ళు ఎరుపెక్కి వున్నాయి. పారిపోయే ప్రయత్నంలో. మిగతా కుర్రాళ్ళతో కలబడి వుంటాడు.

"మీరంతా వెళ్ళరండి" అని చెప్పి, "ముత్తయ్యా ఆ స్టూలు లాక్కుని కూర్చో" అన్నాను.

పిల్లలు కొంతదూరం వెళ్ళి ఆగి నావేపు చూశారు. నేను ముత్తయ్యను కొడతానని వాళ్ళనుకొని వుండొచ్చు.

ముత్తయ్య కూర్చోలేదు.

నేను గడ్డం గీసుకుంటూ, అద్దంలో ముత్తయ్యనే చూస్తున్నాను.

మాది ఆర్ఫనేజి అంటే అనాధాశ్రమం. బాలనేరస్తులు.అనాధలు వుంటారు.కొందరు ఏ అర్ధరాత్రో పారిపోతారు.

ఇవ్వాళ ఆదివారం. ఆశ్రమంలో అంతా చర్చిలో ప్రార్థనల కెళ్ళారు.ఇటువంటి సమయంలో.ముత్తయ్య పారిపోయే ప్రయత్నం చేశాడు.

మా నిబంధనల ప్రకారం ముత్తయ్య చేసిన నేరానికి ఆ రోజు తిండి వుండదు. అంతేగాక, భోజనశాలలో ఉండే పాత్రలన్నీ తోమాలి.

"మీ దేవూరు?"

"తిమ్మ సముద్రం!"

"మీ నాన్న ఏం చేస్తుంటాడు?"

ముత్తయ్య మాట్లాడలేదు. సమాధానం చెప్పడం ఇష్టంలేదు కాబోలు. కిటికీలోంచి మా కాంపౌండ్ ప్రక్కనే వున్న కొండవేపు చూడసాగాడు. ఆ చూపులో నిర్లక్ష్యం వుంది.

"ఇలా పారిపోయి పట్టుబడితే శిక్షేమిటో తెలుసుగా.

ముత్తయ్య మాట్లాడలేదు.

"ఇంకెప్పుడు ఇలా పారిపోనంటే ఎవ్వరికీ చెప్పను."

ముత్తయ్య తల వంచుకున్నాడు.

చర్చిలో గంటలు కొట్టారు. ప్రార్థన కెళ్ళిన పిల్లలంతా గట్టుతెంచుకున్న వరద నీటిలా మైదానంలోకి వచ్చారు.

నేను స్నానం చేసి వచ్చేదాకా ముత్తయ్య అక్కడే వున్నాడు. పారిపోయే అవకాశం ఇహలేదు కాబట్టి నేనూ నిర్భయంగా నా పనులు చేసుకున్నాను.

"పాలు తాగుతావా?"

ముత్తయ్య మాట్లాడలేదు.

ముత్తయ్యను తీసుకుని వంటగది దగ్గరకు వెళ్ళాను. అక్కడదాకా ముత్తయ్య పారిపోతుంటే పట్టుబడ్డాడన్న విషయం తెలిసిపోయింది బ్రదర్ మాత్యూ అదే సంగతి అడిగాడు.

"లేదండి ముత్తయ్య నా దగ్గర పని వుంటే పిలిపించాను. మన కాంపౌండ్ వాల్ మీదకెక్కి వేపముంత కొయ్యబోతే, మన వాళ్ళు పారిపోతున్నాడని పట్టుకున్నారు! అంతే?"

నా సమాధానం అబద్ధమని బ్రదర్ మాత్యూ కనుక్కున్నాడు. నవ్వాడు.

"ముత్తయ్య పారిపోవడం మహజీనీ మహమ్మదు దండయాత్ర లాంటిది!"

ముత్తయ్యంటే వున్న అభిప్రాయం అది.నే రెక్టార్ దగ్గిరి కెళ్ళాను ముత్తయ్యను తీసుకుని.

"ముత్తయ్యను నా స్వంత సంరక్షణలో వుంచుకుంటాను!" ఇది నా విజ్ఞాపన.

"ఆ ప్రభువు ఆజ్ఞ! అలాగే!"

మా రెక్టార్ వృద్ధుడు పైగా మళయాళి. తెలుగు అదో మాదిరిగా వుంటుంది. నెరిసిన గడ్డం, తెల్లని దుస్తుల్లో ముసలి పావురంలా వుంటాడు. ఆయనలోని ఔదార్యం. హుందాతనం గౌరవాన్నీ. ప్రేమను కలుగజేస్తాయి ఆయన ముత్తయ్య తలమీద చెయ్యివేసి "ప్రభువైన ఏసు నిన్ను రక్షించుగాక" అని ఆశీర్వదించాడు.

అలా ముత్తయ్య నా శిష్యుడైనాడు. నా శిష్యరికంలోకొచ్చాక. ఆ రాత్రి నా ప్రక్కనే కూర్చోబెట్టుకుని -

"ముత్తయ్యా! నువ్వు దొంగవో.. జూదరివో అవకుండా చూడాలనే నా ప్రయత్నం.మళ్ళీ పారిపొయ్యావో నీఅంతు చూస్తాను" అని చెప్పా. కానీ వాడి చూపులు. ప్రవర్తన నాకు వాడిమీద అనుమానం కలుగచేస్తూనే వున్నాయి.

నేను ఏ క్లాసులో వున్నా. ఏ పనిమీద వున్నా ముత్తయ్యను కనిపెడుతూనే వున్నా. ఎందుకంటే-

ముత్తయ్య తల్లీ తండ్రీ లేనివాడనీ. సమాజంలో ఆదరణ. గౌరవంలేని హరిజన కుటుంబంలో పుట్టాడనీ.వాడిని సంస్కరించి కీర్తి. నా ఉద్యోగంలో భద్రత. పై పదవి పొందాలని మాత్రం కాదు.

ముత్తయ్యలో పౌరుషముంది.వాడు పారిపోతుంటే పట్టుకున్నారన్న వార్తను నేను వేరేరకంగా చెప్పడం వాడు విన్నాడు. అందరూ దొంగగా భావిస్తున్నారు వాడిని. ఆ సంగతీ వాడికి తెలుసు.అయినా ఈ కుర్ర మాష్టారు.నన్నెందుకు దగ్గరకు తీస్తున్నాడు? ఏడి సంగతి తేలుద్దాం అన్న పౌరుషం ముత్తయ్య ప్రవర్తనలో, ముఖకవళికల్లో చూపుల్లో, చేష్టల్లో నాకు గోచరమైంది.

ముత్తయ్య సవాల్‌ని నేస్వీకరించా.

మా యిద్దరి మధ్య మూగ యుద్ధం ప్రారంభమైంది.

నేను ఈ ఉద్యోగానికి క్రొత్త. పైగా టౌనుకు చాలా దూరంగా కొండల మధ్య కట్టారు ఈ ఆర్ఫనేజి. చుట్టూ చెట్లు. ఆ తర్వాత బోడి కొండలు. ఆశ, నిర్వేదం, ఆకలి, భయం.ఏకాంతం, క్రమశిక్షణా, వీటిమధ్య పిల్లలు ఏదో పోగొట్టుకున్నట్లుగా వుంటారు. సహజంగా పిల్లలలో వుండే చైతన్యం, సంతోషం.విచ్చలవిడితనం వాళ్ళల్లో కనబడదు. దానికితోడు, కాకీ నిక్కర్లు, బనీన్లు ...బ్రతుకంతా ఎడారిలో వున్నట్లనిపించేది నాకు చేరిన క్రొత్తలో.

ఇక బ్రదర్లంతా లేని గాంభీర్యం, పెద్దరికం ఆపాదించుకుని మిగతా వాళ్ళంతా పాపులైనట్లు,తాము పవిత్రులైనట్లు ప్రవర్తించడం నాకు మరీ విసుగేసింది. పాతికేళ్ళ వయస్సులో కోరికలు చంపుకుని బ్రతకడం నాకిష్టంలేదు.

అందుకే ఉద్యోగంలో చేరే ముందు చెప్పాను.నాకు స్వాతంత్ర్యం కావాలి. సిగరెట్లు త్రాగుతాను, మందు తీసుకుంటాను, మాంసం తింటాను.చర్చికి ప్రార్థనకురాను. సినిమాలకు వెడతాను అని.

కమిటీ మెంబర్లంతా క్రమశిక్షణ అని అరిచారు.

రెక్టారుమాత్రం "పూలు పుయ్యొద్దంటే, వాన కురవద్దంటే, ఆగుతాయా! అతను నిజం చెప్పాడు. నాకు నచ్చాడు. ఏసు ప్రభువు అతనికి మంచి గుణములు ప్రసాదించుగాక!" అని ఉద్యోగం ఇచ్చాడు నా అర్హతలుచూసి-హిందువునని తెలిసికూడా.

ఇలాంటి ప్రపంచంలో ముత్తయ్య నాకు తోడు!

ముత్తయ్యకు తల్లి ,తండ్రీ లేరు.

అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు వున్నారో, లేదో తెలియదు.

కానీ ముత్తయ్య మాత్రం."నిజం సార్! మా అమ్మ వుందిసార్!" అనేవాడు.

"ఏ వూళ్ళో ?"

బదులు చెప్పేవాడుకాదు

"మరి నిన్ను చూడటానికి రాదేం ?"

(20వ పేజీలో చూడండి)

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

Vivek Bendre
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

## అమ్మ - (ఇవపేజీ తరువాయి)

సమాధానం లేదు.

"మీ అమ్మకు మీ రెంతమంది పిల్లలు"

"నలుగురం సార్!"

"నిజంగా!"

"నిజం సార్. మా అన్నయ్య రమేశ్ బాబు! ఆతర్వాత నేను.నా తర్వాత రుక్మిణి. దా న్తరువాత మా బుజ్జి సార్! చిన్నది. బలే ముద్దొస్తుంది"

"అయితే మనం వెళదామా ఓ సారి!"

దానికి ముత్తయ్య బదులు చెప్పేవాడు కాదు.

నేనెన్నోసార్లు, ఎన్నో సందర్భాల్లో అడిగి చూశా! ఉహూ: వాడు నిజం చెబుతున్నాడో, అబద్ధం చెబుతున్నాడో తేల్చుకోలేకపోయ్యా.

తల్లి గురించి, తతిమ్మావాళ్ళ గురించి చెప్పేటప్పుడు వాడి మొహంలో విపరీతమైన తేజస్సు, ఆనందం, వెలుగు వచ్చేది. నిజం కాదని ఎలా అనగలను.

"మరి నిన్ను చూట్టానికి ఎప్పుడు రారేం?"

ముత్తయ్య మాట్లాడేవాడు కాదు.

"మా అమ్మ చాలా మంచిది సార్! ప్రొద్దున్నే లేచి, వెన్న చిలుకుతుందా! పండగలొస్తే తలంటు స్నానం చేయించేది. క్రొత్త బట్టలు! గుళ్ళో కెళ్ళేవాళ్ళం సార్. సార్ అక్కడ ఎప్పుడన్నా చక్రపొంగలి పెట్టేవాళ్ళు. ఎంత బావుంటుంది సార్!"

ఇలా కథలుగా చెప్పేవాడు.

"పోనీ నువ్వు ఉత్తరాలు వ్రాస్తుంటావా?"

"డబ్బులుంటే వ్రాస్తాను సార్!"

ఓ రోజు కార్డులు, కవర్లు తెచ్చి బల్ల మీద పెట్టి వుంచాను. రికార్డు రూముకు వెళ్ళి ముత్తయ్యకు సంబంధించిన కాగితాలు తీసి చూశాను.

ముత్తయ్య గురించి వివరాలేం లేవు. తల్లీ తండ్రీ వూరు ఏం తెలియలేదు. రైల్లో దొంగతనం చేస్తుంటే పట్టుబడ్డాడు నాలుగేళ్ళప్పుడు ఇక్కడకొచ్చే ఐదేళ్ళు.

ఇవన్నీ తెలశాక ముత్తయ్యంటే అభిమానం కలిగింది. వాడిని తీసుకుని టౌను కెళ్ళేవాణ్ని. నాతో భోజనం, సినిమాలు, బజార్లు తిప్పేవాణ్ని.

రోజులు గడుస్తున్నాయి.

ఓ రోజు ముత్తయ్య పోస్ట్ డబ్బాలో ఉత్తరం వేయడం చూశాను. పోస్టాఫీసుకు వెళ్ళి వాడురాసిన ఉత్తరం పట్టుకుని అడ్రసు తీసుకున్నాను. ముత్తయ్య చెప్పింది, చెబుతున్నదీ నిజమే. అయితే, ఈ అడ్రసుకి వెళ్ళి ముత్తయ్య చెప్పే వాళ్ళమ్మను చూద్దామని నిశ్చయించుకున్నా.

ఓ ఆదివారం ముత్తయ్య వ్రాసిన అడ్రసు ప్రకారం వెళ్ళా.

పల్లెటూరు వూరికో ప్రక్కన చెరువు. దాని ప్రక్కన వేణుగోపాలస్వామి ఆలయం. ఆలయ ప్రాంగణంలో ఓ తాటాకుల పాక ఆ పాకముందు బక్క చిక్కిన ఆవు.

నన్ను నేను పరిచయం చేసుకున్నాను. ఇంటాయన గోపాలాచార్యులు లేదు. ఆయన భార్య రంగనాయకమ్మ వచ్చింది. వచ్చి నాలుగుత్తరాలు చేతికిచ్చింది.

"మీకు ముత్తయ్యనే అబ్బాయుందే వాడా!"

రంగనాయకమ్మ నవ్వింది. లేదు బాబూ! ఒకబ్బాయి, ఇద్దరాడపిల్లలు! అంతే!"

పేర్లు చెబుతారా?"

"దానికేం భాగ్యం నాయనా! పెద్దాడు రమేశ్! ఆడపిల్ల పేరు రుక్మిణి. ఆఖరిఎ దానిపేరు తులసి!"

"బుజ్జి అనెవరు లేరా?"

"తులసినే బుజ్జని పిలిచేవాళ్ళం?"

ముత్తయ్య వ్రాసిన ఉత్తరాలు చూశా, అందులో ఒక్కటే మాట.

"అమ్మా! నన్ను చూట్టానికి రావూ?"

"ఎవరో బాబూ నాలుగేళ్ళ నుంచీ సంవత్సరానికోసారి ఇలా ఉత్తరం వ్రాస్తాడు. ఎక్కడుంటాడో, ఎందుకిలా [illegible] ఆమె వయసులో పెద్దది. పూచిన తంగేడులా వుంది. ఆమె మాటలు నమ్మకుండా వుండటం ఎలా?

ముత్తయ్య సంగతంతా చెప్పా. ఆమె విని వూ కుంది.

నేలేచి వస్తుంటే నా వెనకే వచ్చింది వీధి దాకా! ఏమన్నా చెబుతుందా. ముత్తయ్య గురించి అనుకున్నా! ఉహూ!

"ఉంటా నాయనా!" అంది.

వెళ్ళేవాడిని ఆగా. నాకెందుకో ఇందులో ఏదో రహస్యం వుందని. దాన్ని తెలుసుకోవాలని అనిపించింది.

"అమ్మా! మీరు ఒక్కసారివచ్చి ముత్తయ్యను చూడకూడదూ?"

"అదెంత భాగ్యం నాయనా! తప్పకుండా వస్తాను.... కాసీ"

"చెప్పండి?"

"నా కొడుకులాంటివాడివి! ఏమనుకోకు! ఆ దేవుడు తప్ప మాకు దిక్కులేదు. రెక్కల కష్టంమీద బ్రతుకుతున్నాం. దూరాభారం రావాలంటే పైకం వుండాలి. ఎలా రాం?"

పెదతనం, ఆమె దైన్యం, పేదతనం చూశాక నాకు మాట రాలేదు. వచ్చేశాను.

నేను ఆశ్రమానికి వచ్చేసరికి ఓ ఘోరం జరిగింది. కోతి కొమ్మంచులాడుతూ చెట్టు మీద నుంచి పడి,ముత్తయ్య తల పగిలింది. ఆస్పత్రిలో చేర్చారు.

వెళ్ళి చూశాను. స్పృహలో లేదు.

"అమ్మా! అమ్మా! నన్ను చూట్టానికి రావూ!" అని కలవరిస్తున్నాడు.

"స్పృహ లేదు. సబ్‌కాన్షస్‌లో కలవరింతలు! అంతే!" డాక్టరు చెప్పాడు.

నాకేం చెయ్యాలో తోచలేదు. రోజులు గడుస్తున్నాయి. పరిస్థితిలో మార్పులేదు. రోజు రోజుకీ క్షీణిస్తున్నాడు తప్ప బ్రతికి మళ్ళీ మామూలు మనిషవుతాడని నాకు నమ్మకం కలగలేదు. డాక్టరూ అదే అభిప్రాయంలో వున్నాడు.

వెంటనే కొంత డబ్బు మనియార్డరు చేస్తూ తక్షణం రమ్మనీ. ముత్తయ్య ప్రమాదంలో వున్నాడనీ వ్రాశా రంగనాయకమ్మకు.

(తరువాయి 2 1వ పేజీలో)

4811 Stelton Rd.
South Plainfield
N.J. 07080

(201) 753-0620

TAJ MAHAL BOUTIQUE & SUPER MARKET

* Full line of Indo-Pak Groceries
* Spices, Nuts, Sarees
* Appliances 110v & 220V and Accessories
* Fresh Vegetables Every Week
* Audio & Video Cassettes
* 2000 Movies in VHS Video in Hindi, Tamil, Telugu, Malayalam, Punjabi, Pakistani and also English.

VISIT US AND TRY OUR SERVICES

Store Hrs: Tuesday thru Saturday 11 A.M. to 8.30 P.M.
Sunday 11 A.M. to 7.30 P.M.
Monday Closed.

[We accept Mail Orders by UPS or COD]

## అమ్మ - 20వ పేజీ తరువాయి

రెక్టారు మాత్రం రోజూ వచ్చి చూచి వెళ్ళేవాడు. వచ్చినప్పుడు ముత్తయ్యను చూసి ప్రార్థన చేసేవాడు "ఏసు ప్రభువు అనుమతి ఎలా వుందో!" అనేవాడు. ఆయనొక్కడే నాకు అండ. కొండంత బల మూనూ

"డబ్బు కావాలంటే తీసుకో నాయనా!" అని కూడా అన్నాడు నా పరిస్థితి చూసి. ఆ మనిషిలోని దైవత్వానికి నమస్కరించాను.

వారం అయింది. డాక్టర్లు ఆశ వదలుకున్నారు పూర్తిగా. శవాకారంగా ముత్తయ్య పడుకుని వున్నాడు అంపశయ్య మీద ఏకాదశి కోసం చూస్తున్న భీష్ముడిలా.

"అమ్మా - అమ్మా. నన్ను చూట్టానికి రావూ?" ముత్తయ్య పెదవులు కదులుతున్నాయి లేని. రాని అమ్మకోసం.

గోపాలాచార్యులు. రంగనాయకమ్మ వచ్చారు. నేను వాళ్ళు రారని నిశ్చయించుకున్నా ఎప్పుడో. వాళ్ళని చూడగానే నాకు ఆశ్చర్యమేసింది.

"ఇతనేనమ్మా ముత్తయ్య!"

రంగనాకయమ్మ వస్తూనే. ముత్తయ్య ప్రక్కన కూర్చుని. అతని గుండెలు నిమిరి "నాయనా! అమ్మ నొచ్చాను చూడు" అని అంది.

"వాడు ఏ కులస్తుడో!" గోపాలాచార్యులు గునుస్తోనే వున్నాడు." వెధవ తద్దినం. వాడు అమ్మా అనడం. ఇది తగుదునమ్మా అని రావడం! ఛ ఛ! ఇక చాల్లేరా పోదాం!....." ఇలా గోపాలాచార్లు సణుగుతూనే వున్నాడు వున్నంత సేపూ.

నే వెళ్ళి ముత్తయ్య చెవులో చెప్పా. "అమ్మ వచ్చింది ముత్తయ్య-చూడు" అని. ఎంతో సేపటికి ముత్తయ్య కళ్ళు తెరిచాడు. రంగనాయకమ్మ ముత్తయ్యను వళ్ళోకి తీసికుని. అమృత హస్తాంతో మొహం ప్రేమతో నిమిరి "వచ్చా బాబూ! అమ్మను. మీ అమ్మను. చూడు నాయనా!" అంది ఎన్నో జన్మల బంధం వున్నట్లు.

నా కళ్ళు చెమరించాయి ఆమె అనురాగానికి. ఆప్యాయతకు.

ముత్తయ్య తదేకంగా ఆమెనే చూస్తూ వున్నాడు ఎండిన కళ్ళల్లో నీరు ద్రవించింది ఆమె. ముత్తయ్య నుదురు ప్రేమతో స్పృశించింది. "అమ్మను నాయనా!" అంది అమృతం కురిసినట్లు.

ముత్తయ్య కళ్ళు శాశ్వతంగా. తృప్తిగా మూసుకున్నాయి.

అయిపోయింది.

"ఊ! అయిందిగా! ఇక పదా!" గోపాలాచార్యులు కదిలాడు. రంగనాయకమ్మ అనుసరించింది.

వెడుతూ "నాయనా ఆ శవాన్ని ఏం చేస్తారూ?" అనడిగింది.

"పూడుస్తారు! నీకెందుకూ రాక!"

ఆమె నవ్వింది. "చూడు నాయనా. ఏ తల్లి కన్నదో. పాపం బిడ్డ అమ్మా. అమ్మా అంటూ ఆఖరి క్షణాలదాకా కలవరించాడు. అతన్ని సమాధి చేసినచోట రాతి పలకం పెడితే అతని అమ్మగా నా పేరు వ్రాయించు. ఆ ఆత్మ శాంతిస్తుంది."

ఆ తల్లి గోపాలాచార్యులవెంట వెళ్ళింది. ఆ మాతృ హృదయానికి రెండు కన్నీటి బొట్లు రాల్చి మనస్సులో నమస్కారం చేశాను.

WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

# సన్నుతి

—శ్రీ వేమూరి వేంకటరామనాధం
NAIROBI, KENYA

వెలుగు

చూమకొలంది నీదు సొగసుల్ మునుగాంచని స్వప్నభావనా
వీచిక లట్లు క్రమ్మను ద్రవించిన నా కనుపాప లందు. నే
దో చకితప్రమోదనిధిధోరణి వెన్నెలలున్ తటిల్లతా
రోచియు నీరజాప్తశతలోచనముల్ మిళితమ్ము లైనటుల్.

అంతటి వెల్గు విశ్వనివహమ్ముల పొందికలో హఠాన్మహ
త్త్వాంతవిశేషమై జనన మందియె యుండవలెన్. క్షణమ్ము వి
భ్రాంతి విగాహితస్థితిని వజ్రత నందిన నా కనుంగవన్
వింత జిలుంగు తళుక్క ప్రతిబింబము నింపును స్తబ్ధతాస్థితిన్.

అది స్థిరబద్ధకాచ నయనామల లక్షణ మేమొ గాని. నా
యెదుటనె నిల్చియున్న భవదీక్షణపంక్తిని గాంచలేను. నీ
పదములనంటు కప్పురపుపళ్ళెరమున్ గనలేను. రత్నముల్
పొదివిన కంఠహారముల పుత్తడిపోడిమియున్ గనన్ ప్రభూ.

నీవే యీ వెలుగైతివో. దెసల సంధిన్ వెల్గువౌ కాంతి రే
ఖా వాల్లభ్యము సోకి సర్వము సితాంకస్నిగ్ధమౌ వార్ధిఫే
నావిర్భావము పొందెనో యొకటె దృశ్యంబై నటుల్ నల్గడల్.
నీవున్ నేనను భిన్నకల్పనల కేనిన్ తావు లేనట్లుగన్.

సంబంధములు

నీకున్ నాకును నెన్నియేండ్లుగనొ యందియందగా రాని శు
భ్రాకాశాంచల నిత్యకాంతి గత సంబంధమ్ము లున్నట్లు. నా
యాకారంపు విభిన్నపూర్వకృతులం దల్పమ్ముగానైన నీ
దౌ కారుణ్యము చిమ్మినట్టులును దృశ్యంబౌ కనుల్ మూసినన్.

దాగుడుమూత లట్టులు. త్వదంఘ్రియుగమ్మను నేను. నీవు నా
రాగవిరక్తియున్. వెదకులాడుచు నుంటిమి యేండ్లకేండ్లు. నా
రేగిన కారుమాయతెర లెత్తవు నీ విదియేమి యాటయో:
నే గమనించలేను గద నీ గుఱుతుల్ గురుయోగబద్ధముల్.

అన్వేషణ

గిరులను దాటియున్ చదలు కెంపుల సొంపు మొదళ్ళుమించి. నీ
గుఱుతుల బాట లేవొ వెదకున్ జడతన్ మమతన్ కనుల్ నినున్:
తెఱచియు మూత వడ్డ వివి తీరని కోర్కులు పేర్చు చీకటిన్.
నిరతము నల్గడల్ పొరలు నీ ద్యుతి చిహ్నములన్ గ్రహింపకే.

---

*Our contributor: Prof. Ramanadham was a professor of commerce in Andhra & Osmania Universities. After spending nearly 20 years in the U.N. New York he is now on a special assignment in Kenya. Prof. Ramanadham is an author of many daule dramas & poems.


*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

**RAMESH SAKARIA**
**FUTURES TRAVELS INC.**

IATA ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
Office (212) 532-2180 • Res. (212) 343 /379 eve
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

VRD SYSTEMS
CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

## భర్తల దౌర్జన్యం నశించాలి!

విశాలాక్షికి కడుపులో మండిపోతోంది. ఒళ్ళంతా వాతలు తేలినయ్యేమో ఒళ్ళు కూడా భగభగ మండిపోతోంది. పొద్దున్నుంచీ కన్నీళ్ళతోనే 'భర్తల దౌర్జన్యం నశించాలి' అని మనసులోనే నినాదాలిస్తోంది హఠాత్తుగా ఒక ఐడియా వచ్చింది–దాంతో ఆవేశం కూడా వచ్చింది 'ఇట్లా లాభం లేదు. భర్తలందరికీ బుద్ధి రావాలంటే కలం పట్టాలి–అవును కలం పట్టాలి' అనుకుంది విశాలాక్షి దీక్షబూనినట్లు. కలం పత్తే బుద్ధెలా వస్తుందన్న అనుమానమొస్తే మరి కలమే కదా చైతన్య వాహిక. ఏ చైతన్యం రావాలన్నా పత్రికామాధ్యమంలో కలం ద్వారా రావాల్సిందే కదా!

కానీ వచ్చిన చిక్కల్లా విశాలాక్షి ఇంతకు ముందెప్పుడూ కలం పట్టలేదు. అంటే స్కూల్లో చదవలేదు. రాయలేదు అని కాదు- ఆ మాటకొస్తే కాలేజీ కూడా చదివింది.

ఎటొచ్చీ రచనలు చేయడానికి కలం పట్టలేదు. కానీ ఇప్పుడు విశాలాక్షికి ఆవేదనలోంచి ఆవేశం వచ్చింది. దుర్మార్గులైన భర్తలందరిమీదా కోపం వచ్చింది. పెట్టె అడుగున పడివున్న పెన్ను తీసి, పాళీ సరిచేసి, ఇంకు పోసింది. తెల్ల కాగితాల మీద భర్తల నిరంకుశత్వాన్ని దుయ్యబట్టింది. ఓపికున్నంతవరకూ తిట్టింది. భర్తలమీద భార్యలందరూ తిరగబడాల్సిందే. దౌర్జన్యం సహించకూడదంటూ ఢంకా బజాయించినట్లు చెప్పింది. వ్రాయడం పూర్తయ్యాక చదివిచూస్తే ఏకబిగిన ఐదారు పేజీల తిట్లు. కసిగా నవ్వుకుంది. ఇది ఏదైనా పత్రికకు పంపించాలి. అంటే ఇన్నితిట్లు తిడ్తే బాగుండదేమో-

అన్న అనుమానం వచ్చి అందులోంచి కొన్ని తిట్లు తగ్గించి మళ్ళీ వ్రాసింది విశాలాక్షి 'భర్తల దౌర్జన్యం నశించాలి' అన్న శీర్షిక వ్రాసి తన అభిమాన స్త్రీల పత్రికకు పోస్టుచేసి, తృప్తిగా నిట్టూర్చింది.

తాగి వచ్చినప్పుడు తప్ప విశాలాక్షి మొగుడు మంచివాడే పాపం సంవత్సరానికో సినిమాకి తీసుకెళ్తాడు కూడా. కానీ వచ్చిన గొడవల్లా రోజూ చుక్కేసుకోందే ఇంటికి రాడు. ప్రతి రెండు రోజులకోసారి కారణమున్నా లేకపోయినా భార్యని చితక్కొట్టడం అతని హాబీ అందుకే ప్రతి రెండు రోజులకూ భర్తమీద కోపం ప్రజ్వరిల్లుతూనే వుంటుంది విశాలాక్షికి.

ఆ రోజు ఉదయం పోస్టువాడు పోస్టులో రెండు ఉత్తరాలతోపాటు ఒక పత్రిక కూడా పడేసి పోయాడు- ఆ సమయంలో విశాలాక్షి మొగుడికి అన్నం వడ్డిస్తోంది. పోస్టువాడిచ్చిన పత్రికను కళ్ళు విశాలం చేసి పేజీలు తిరగేస్తోంది విశాలాక్షి ఒక చోట ఆగిపోయింది. ఆశ్చర్యంగా చూపింది 'భర్తల దౌర్జన్యం నశించాలి'- అనే శీర్షికతో వ్యాసం. కింద ముచ్చటగా అచ్చులో విశాలాక్షి పేరు.... కలా, నిజమా అని కళ్ళు నులుముకొని మరీ చూసింది- వచ్చి నిజం!

భోజనం ముగించి చెయ్యికడుక్కొచ్చిన విశాలాక్షి పతిదేవుడు ఆమె చేతిలో పుస్తకం గుంజుకున్నాడు దురుసుగా. 'ఏమిటిది' అని ప్రశ్నించేలోగానే పెద్ద శీర్షిక. కింద విశాలాక్షి పేరూ కనిపించినై! గబగబ అక్షరాల వెంట అతని కళ్ళు పరిగెత్తినై.

హఠాత్తుగా జరిగిన ఈ పరిణామానికి దిమ్మెరపోయి నుంచుంది విశాలాక్షి. అచ్చులో తన వ్యాసం వస్తుందనీ, అది ఇంత హఠాతుగా భర్త చేతిలో పడ్తుందనీ ఆమె ఊహించలేదు. తను రచయిత్రి అయినందుకు భర్త మెచ్చుకుంటాడేమో'. అని ఆలోచించే లోపలే భర్త ఆ పత్రికను విసిరికొట్టాడు కోపంగా: నేలమీద కాదు-విశాలాక్షి మొహంమీద. ఇష్టమొచ్చినట్లు తిట్ల పరంపరతో పాటు ఆమె ఒంటిమీద అతని చేతివేళ్ళు వాతలుగా తేలుతున్నై "పిచ్చి రాతలు రాస్తావా? ఆడవాళ్ళందర్నీ ఉద్ధరించేందుకు నువ్వు అవతారమెత్తావా? నీలాంటి వాళ్ళకి ఇంత తక్కువ డోసు సరిపోదే - ఇంకాస్త ఘాటుగా అంటించాలి లేకపోతే మొగుళ్ళ దౌర్జన్యానికి ఎదురు తిరగమంటావా? ఏదీ, ఒక్కసారి ఎదురు తిరగవే అప్పుడు చూపిస్తా. నా అసలు తడాఖా .." అంటూనే ఆమెను శక్తి మేరకి కొడ్తున్నాడా పతి దేవుడు. దెబ్బలు ప్రతిఘటించడానికి ప్రయత్నిస్తూనే నిస్సహాయంగా కొట్టొద్దని ప్రాధేయపడ్తోంది విశాలాక్షి.

"ఇంకెప్పుడన్నా ఇలాంటి పిచ్చి రాతలు రాశావంటే చంపేస్తా" అని ఒక హెచ్చరిక చేసి— ఆ పత్రిక చింపి పారేసి ఆఫీసుకు వెళ్ళిపోయాడు రుసరుసలాడుతూ.

కన్నీళ్ళ మధ్య కూర్చున్న విశాలాక్షి పత్రికలోని 'రచయిత్రి విశాలాక్షి' జాలిగా చూస్తోంది. 'భర్తల దౌర్జన్యం నశించాలి' అన్న అక్షరాలన్నీ కలసి ఆమెను పరిహసిస్తున్నాయి.

—తెన్నేటి సుధ

## అసలు బాధ

చదువులో ఏమీ శ్రద్ధ చూపడంలేదని. అందుకే ఆరేళ్ళ కృష్ణకుమార్‌కు అన్నీ సున్నాలే వస్తున్నాయని కాన్వెంట్‌లో ఇంగ్లీషు పాఠాలు చెప్పే మేరీ టీచర్. కృష్ణకుమార్ తల్లికి ఉత్తరం వ్రాసింది.

కృష్ణకుమార్ తల్లి వెంటనే ఓ రోజు సాయంత్రం కృష్ణకుమార్ ఇంగ్లీషుటీచర్‌ని ఇంటివద్ద కలిసి "మా కృష్ణ- చదువుపట్ల శ్రద్ధచూపక పోవటానికి అసలు కారణం ఏమిటో తెలుసుకోలేక పోయారా టీచర్" అంది.

మేరీ టీచర్ నవ్వి "ఈ మధ్య మీవాడి విషయమే రిసెర్చి చేస్తున్నాను! మీ వాడికి ఆడపిల్లల స్నేహం ఎక్కువ! ఎప్పుడు చూసినా ఏపిల్లగౌనో లాగుతాడు- జడరిబ్బనో ఊడదీస్తాడు! మొన్న ఓపసిపిల్ల జడకు మరో పిల్లజడను ముడివేశాడు! మీవాడి ఈ ఆటలు మాన్పించగలిగితే–చదువు తప్పక వస్తుంది! అందుకే నా ప్రయత్నంగా నేను ఆలోచిస్తున్నాను. దీనికేదైనా విరుగుడు కనిపెట్టాలి!" అంది.

ఆ మాటలు వింటూనే కృష్ణకుమార్ తల్లి ముఖం మతాబులా వెలిగిపోయింది. ఆమె సంతోషం పట్టలేక దాదాపు ఆ టీచర్‌ని హృదయానికి హత్తుకుంటూ. "మావాడివన్నీ వాళ్ళ నాన్న పోలికలే! మా అత్తగారు....ఇప్పటికీ మా వారి స్కూలు చిలిపి అల్లర్లు కథలు కథలుగా ఇలాగే చెబుతుంటారు! మీకు పుణ్యముంటుంది–మావాడి అల్లరిమాన్పించే ఆ విరుగుడేమిటో త్వరగా కనుక్కోండి.... ఆ ఫార్ములా కాస్త మా వారి మీద నూ ప్రయోగిద్దామని ఆశ!" అంది. తన బాధ చెప్పలేక చెప్పివేస్తూ.

—నఫీజుద్దీన్


# SAVE TAXES

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

(212) 762-7173 01345 1284

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654

NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

Youth Forum      Answers to this month's Telugu Jyothi Questions.

1. Ayatollah Khommeni, the religious ruler of Iran, 84 years is the oldest, followed by China's President (Chairman of the Communist Party) Deng Xiaoping, 81 years, follwed by USA President, R. Reagen, 77 years old.
2. Believe it or not, Thomas A Edison ! Out of several 'useful' hundreds of inventions, this is one of them.
3. Illa Stoyanov, at age 53, in 1981 became the youngest great grandfather when his daughter Angelina Qavlova became a grandmother at the age of 30. They all come from Bulgaria. It is quite possible in olden days, India also would have had such young grandfathers/grand mothers, but records of such extent are not available.
4. The Unicorn, a fabulous creature of myth, whose elusive soul can only be tamed by a maiden's magic power, was a favourite with artists for centuries. It is supposed to be a horse, not a goat, wild and ferocious and yet a 'messenger of love'.
5. If you have guessed that the highest rice producer is USA or India, you are wrong. South Korea, harvesting rice sometimes 3 times a year, comes first with 4,150 Kg per hectre and next best is China with 2,825 Kg. USA has a little less than this, but they harvest only once a year usually and change the crop for the second and third harvests of the year. Thus the agricultural 'yield' per acre is highest in USA.

6. Thailand is the only country that allows feet to be used in Boxing. As you know, boxing is the beastliest and the richest game in the world.
7. "Guinness Book of World Records" holds a world record for sale (48 mill copies) and in each language it has been translanted to (23 by 1982, expected to be translated to 57 languages by 1986). Only Bible outscores in production numbers in any language, but most often Bible is not sold. Sir Hugh Beaver, managing director of the Guinness Brewery in Dublin, Ireland, the largest exporter of Beer in the world, developed the idea of getting such 'world records' written while he was in a pub. With the help of Chirstopher Chataway, he found twin sportswriters, Ross and Norris McWhirter as the best persons to collect the material he wanted and to publish in a bbok. The "Guinness Book" came out in 1954 and in four months was the best selling 'non-fiction' book in England - and soon it spread like wild fire. More 'records' were added and then the translations into other languages started. Ross McWhirter was later shot dead in front of his house by an Irish terrorist.
8. Vit C is considered to be the best 'defence' against any illness and especially against common colds. The cheapest source is the tablets 1 (not orange juice !). The richest source and in places where the trees are there, the cheapest and richest source is Amla ("usirikāya)
9. Luisiana and New Hampshire are the two states with high French speaking populations. In fact, Luisiana was purchased from France in 1803.
10. It is not possible to have more than twice, the "Friday, the thirteenth' in year. based on only one Friday in a week and the date 'thirtteenth' occuring only 12 times in a year.
11. Unmanned metro (subway) is in existance even in USA (e.g., Florida air port), but the longest and first, is in Lille, France. It is 13.3 km long, The cars carry about 100 passengers, and is operated by 5 member crew from a central office, equipped with 24 videoscreens, and 250 video cameras all along the route. They cruise at about 35 Km/hr.
12. Rubik's (original) cube has a total of 27 smaller cubes and in 6 colors The cube has 43 billion possible rearrangements !. Designed by Erno Rubik, a professor of Archetecture in the college of Applied Arts in Budapest, Hungary. It was originally called 'Buvos Kocha' -meaning Magic Cube. Prof Rubik designed his cube as an aid to his students in recognising spatial relationships in three dimensions. The idea was born in 1974, and licence was obtained in 1975.

Continued. P. 24. . P

13. The first woman shot and killed by FBI of USA was Bonny Parker of Bonnie and Clyde notoriety.
14. "The Natutilus" launched from New London, Conn in Jan 1954 was the first nuclear submarine in the world. On its maiden voyage it went beneath the polar ice caps. It was 319 feet long. Recently it was 'retired' and is now going to be kept as a museum piece.
15. Zippers were discovered by Whitcomb Judson originally for shoes as the 'clasp locker and unlocker'. Subsequent slight modifications found million uses for these zippers !
16. You are right if you have guessed that it was right after Columbus came(1492) to North America. They picked up this habit from the local Indians who were 'drinking' the smoke and enjoying it. It was thus imported to Europe along with others including certain diseases unkown to Europe then.
17. The United Kingdom of Great Britain and Northern Ireland, in short U.K. is that long name member of North Atlantic Treaty Organisation.
18. First World Rubik's Cube Championship was hled at Budapest, Hungary in 1983. And was won by Vietnameese born 16 yr old American boy, Minh Thai in 22.9 seconds. Prior to this, many countries were holding their own Rubik's Cube championships, and first time it was done within 60 secs. in 1980. The inventor, Mr Erno Rubik himself has his best time at 60 sec.
19. Beileve it not, Madras University was served by Sir A. Lakshmanaswami Mudaliar for 27 years as Vice Chancellor. This is the world record.
20. The world's largest omlett was cooked for local festivities at Varennes sur Allier, a small village near Vicky, France using 7200 eggs and 110 Kgs of lard amd butter by 12 cooks, using an unusually large frying pan.

PROBLEM OF THE MONTH :

Can you get 50 coins for one dollar ? (Any combination is okay)

Answer in next month's Telugu Jyothi.


# CORAL & JADE NOVELTY

80-35, 159TH STREET, JAMAICA, N.Y. 11432

CORAL, JADE, OPAL, AMETHYST, MALACHITE, TURQUOISE, GOLDSTONE, TIGEREYE, GARNET, HEMATITE, CRYSTALS & JAPANESE PEARLS

FASHION JEWELRY SETS IN CUBIC ZIRCONIA
CORAL ROSE & JADE LEAVES
MANY MORE COMBINATIONS

GOLD BANGLES

FREE COLORED BROCHURES: Send stamped & self addressed No. 10 envelope (39ct. stamp)

FOR MAIL ORDERS CALL OR WRITE TO:
SHANTA BHAT (718) 591 5154

# మందార మకరందాలు

(బమ్మెర పోతన భాగవతమునకు పి. నారాయణ రెడ్డి కమనీయ వ్యాఖ్య / యువభారతి ప్రచురణ)

మందారమకరందమాధుర్యమునఁ దేలు
మధుపంబు వోవునే ? మదనములకు;
నిర్మలమందాకినీవీచికలఁ దూఁగు
రాయంచ సనునె ? తరంగిణులకు;
లలితరసాలపల్లవఖాది యై చొక్కు
కోయిల సేరునే ? కుటజములకుఁ;
పూర్ణేందుచంద్రికాస్ఫురితచకోరక
మరుగునే ? సాంద్రనీహారములకు;

అంబుజోదరదివ్యపాదారవింద
చింతనామృతపానవిశేషమత్త
చిత్త మేరీతి నితరంబుఁ జేరనేర్చు ?
వినుతగుణశీల ! మాటలు వేయునేల ?

సంస్కారాన్నిబట్టి మనసు. మనసునుబట్టి మార్గం. ఆ మనోగతిని మళ్లించడం ఎవరికి సాధ్యం ? భగవంతునిపాదాలను భజించడంలో మత్తెక్కిన చిత్తానికి మరోచింత ఉంటుందా ? ఉండదు. ఆ ఉండదనే సత్యాన్ని నాలుగు రకాలుగా బహుముఖాలుగా చెప్పితేనే గాని పోతన్నమనసు నిండదు.

ఒకవిషయాన్ని తీసుకుని అలంకారబలంతో వాక్యనిర్మాణకౌశలంతో నొక్కి-నొక్కి చెప్పడం పోతన్నకు ఒంటపట్టిన గుణం. ఇది పాల్కురికి సోమన్నలో ఉంది. ఆ వరినరాలలో పుట్టిన బమ్మెరపోతనలోనూ ఉంది. ఇది వక్తృత్వశైలి (Rhetoric Style). ఒకవక్త వేదికపై నిలిచి ఉద్ఘాటించే ధోరణి.

మందార మకరందాల తీపి మరగిన తుమ్మెద ఉమ్మెత్తపూలను చేరుకుంటుందా ? ఆకాశగంగాతరంగాలలో ఉయ్యాలలూగే రాజహంస వాగులకూ వంకలకూ వెళుతుందా ? తీయనిమామిడిలేతచిగుళ్ళను తిని పరవశించే కోయిల కొండమల్లెలను కోరుకుంటుందా ? పండు వెన్నెలబయళ్ళలో విహరించే చకోరం మంచుపొగలవైపు పోతుందా ? లేదు. లేదు. వీలుకాదు. వేయి మాటలెందుకు ? పరమాత్మని వలచిన మనసు మరోవైపు చేరుకోదు.

ఈ పద్యం భక్తికి పట్టుగొమ్మగా నిలిచింది. పోతన్న రచనాశక్తికి నిలువుటద్దంగా నిలిచింది. నిజానికిది—

"క్షీరాబ్ధిలోపలఁ గ్రీడించుహంస,
గోరునే పడియల నీరు ద్రావంగ ?"

అనే పాల్కురికి సోమన్న పద్యప్రభావంతో పుట్టిందే. అయినా ఈపద్యం పొందిన ప్రచారం అపారం. ఈ పద్యంలో కనీసం మొదటిపాదం రాని తెలుగువాడు దాదాపుగా లేనేలేడు. ఒకవేళ ఉంటే వాడు తెలుగువాడు కానే కాడు. ఇంతటి వశీకరణశక్తికి మూల కారణం మధురాక్షరసమ్మేళనం -"మందార", "మకరంద", "మాధుర్య", "మధుప" "మదనములు". ఒక్క పాదంలోనే ఇన్ని మకారాల గుబాళింపు. అందుకే ఈ పద్యం తెలుగువారి నోటి కెక్కింది— హృదయకోటి కెక్కింది.

ఈ ఒరవడిలో పోతన్న ఎన్నెన్నో పద్యాలను తీర్చిదిద్దుకున్నాడు.

"కమలాక్షు నర్చించు కరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ",
"కంజాక్షునకు గాని కాయంబు కాయమే
పవనగుంభిత చర్మభస్త్రి గాక"
"సంసారజీమూతసంఘంబు విచ్చునే
చక్రిదాస్యప్రభంజనము లేక".

## MUSINGS

"SUBBARAO"

" I AM CONTENT TO KNOW THE WRITER IN THE PAGES OF HIS BOOK AND THE PAINTER IN HIS PICTURES" - SOMERSET MAUGHAM ('In a Strange Land', shortstory)

Compare this with the current craze and thirst to know all the details of personal lives of "Celebrites". Look at the enormous popularity of magazines like 'People", talk shows on TV, Radio, Gossip Columns and Magazines. Even news shows have become talk shows. And consider, what Susanne K. Langer (in 'Philosophical Sketches') says, "Art is indeed, the spearhead of human development, social and individual. The vulgarization of art is the surest symptom of ethnic decline."

"రచయిత తన రచనల ద్వారానూ, చిత్రకారుడు తన చిత్రముల ద్వారానూ తెలుస్తే చాలు నాకు, ముఖ పరిచయాలు వగైరా నాకు అక్కర లేదు"

— సామర్సెట్ మామ్

ఒక్క సారి, దీన్ని మన చుట్టూ వున్న వాతావరణంతో పోల్చి చూడండి. అందరి ప్రముఖుల వ్యక్తిగత విషయాలన్నీ, చిన్నా పెద్దా విషయాలన్నీ మనకు కావాలి. ఎన్ని పత్రికలూ, TV, రేడియో కార్యక్రమములన్నీ వీటిని గూర్చే కదా! ఆఖరికి వార్తా కార్యక్రమములు కూడా ఈవిధంగానే తయారయ్యాయి. "కళలు మానవ, సాంఘిక, వ్యక్తిగత పురోభివృద్ధికి ముఖ్య చిహ్నాలు. అవి వాటిలోని ఉన్నతి కోల్పోయి తేలికగా, ఆర్భాటంగా మారుతున్నాయంటే ఆ జాతి క్షీణత దగ్గర పడుతున్నదనమాట!" — Susanne K. Langer, (Philosophical Sketches)



పిల్లలగాను డిజైను — CH. శారదాప్రసాద్

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

AIR-INDIA
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name

Address

City, State, Zip

Phone

My travel agent is

**The Festival of India is coming to the USA in 1985-1986**

एअर इंडिया AIR-INDIA

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

## TELUGU FINE ARTS SOCIETY - TELUGU YOUTH ASSOCIATION ANNUAL PICNIC

## తెలుగు కళాసమితి - తెలుగు యువజన సమాఖ్య **వనవిహారం**

YOU ARE CORDIALLY INVITED WITH FAMILY AND FRIENDS FOR AN ANNUAL PICNIC ORGANIZED BY THE TYA IN COOPERATION WITH THE TFAS. LOTS OF GAMES AND LOTS OF FUN IS PLANNED. THE PICNIC IS PLANNED AND CO-ORDINATED COMPLETELY BY THE TELUGU YOUTH. YOUR PARTICIPATION IS VERY MUCH APPRECIATED. BOATING, SWIMMING, HIKING ARE ALSO AVAILABLE. PLEASE BRING AS MANY GAMES AS POSSIBLE.

మీరు, మీ స్నేహితులు, కుటుంబ సభ్యులందరినీ ఆహ్వానిస్తున్నాము.
ఇది మన యువజనులచే ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడ్డది.

TIME: 12 NOON, DATE: AUGUST 24, 1985, PLACE: HEDDEN PARK, RANDOLPH, NJ.

మధ్యాహ్నం 12 ఘం॥, ఆగష్టు 24, '85 ; హెడెన్ పార్క్, రాండాల్ఫ్, న్యూజె.

DIRECTIONS: ROUTE 287 SOUTH OR NORTH TO ROUTE 10 WEST - 6 MILES - EXIT TO DOVER-CHESTER ROAD - MAKE A RIGHT TURN - ¼ MILE AT 'T' MAKE A LEFT INTO QUAKER CHURCH ROAD - RIGHT ONTO CONCORD DRIVE INTO THE PARKING LOT OF THE HEDDEN PARK.

FOR FURTHER INFORMATION: SUDHIR (201) 328-0759, KALYANI (718) 723-4641, MADHU (201) 267-1764, MADHU (718) 886-4647, MADHAVI (201) 238-2768.

POTLUCK LUNCH - WE APPRECIATE IF YOU LET US KNOW IF YOU ARE JOINING US.

## సితార్ - లలితసంగీతం

ప్రఖ్యాత సితార్ విద్వాంసులు - దక్షిణ భారత
రవిశంకర్ గా కీర్తింపబడి, ప్రశంసించబడ్డ
శ్రీ జనార్ధన్ గారిచే. శ్రీమతి ఇందిరాజనార్ధన్,
తంబూరపై, శ్రీ లక్ష్మణ్ తబలాపై సహకారం
ప్రఖ్యాత సినీ నేపథ్యగాయకుడు శ్రీ రామకృష్ణ
గారిచే సంగీత కార్యక్రమము: ఆదివారము,
ఆగష్టు 25, 1985 సాయంత్రం 5 గంటలకు

*HINDU TEMPLE AUDITORIUM, 45-57 BOWNE STREET, FLUSHING, NEW YORK*
*PHONE: (718) 886-4647, (718) 961-1199*
*DONATION: $5.*

పై కళాకారులను అయిదవ ఉత్తర అమెరికా
తెలుగు సమ్మేళనములో పాల్గొనుటకు, ఉత్తర
అమెరికా పర్యటనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంపించింది. అందరూ తప్పక పాల్గొని
కార్యక్రమమును జయప్రదమొనరించగలరు


## PAUL R. RAJAN

### ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE